



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం,
నవంబరు 24, 2023

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 10 వెల 4/-




## నేడు ఆర్మూర్‌కు అమిత్ షా

హైదరాబాద్, నవంబరు 23 : బీజేపీ నేత, కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలంగాణ ఎన్నికల ప్రచారంపై దృష్టి పెట్టారు. శుక్రవారం నుంచి వరుసగా మూడు రోజులు పాటు రాష్ట్రంలో బహిరంగ సభలు, రోడ్ షోల్లో పాల్గొని ప్రచారం చేయనున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం ఆర్మూర్‌లో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు. అనంతరం రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి, అంబర్‌పేట నియోజకవర్గాల్లో రోడ్ షోలు నిర్వహించనున్నారు. 25వ తేదీ ఉదయం కొల్లాపూర్ నియోజకవర్గంలో జరిగే సకల జనుల విజయసంకల్ప సభలో పాల్గొనున్న షా.. అదే రోజున మునుగోడు, పటాన్‌చెరులో వేర్వేరుగా జరిగే బహిరంగసభల్లో మాట్లాడతారు. అలాగే, ఆ రోజు సాయంత్రం ఖైరతాబాద్ నియోజకవర్గంలో రోడ్ షోలో పాల్గొంటారు. ఇక, 26వ తేదీ ఉదయం మక్తల్, మధ్యాహ్నం ములుగు, భువనగిరి, సాయంత్రం కూకట్‌పల్లి నియోజకవర్గాల్లో వేర్వేరుగా జరిగే బహిరంగ సభల్లో పాల్గొంటారు.



## మునుగోడులో డిసైడింగ్ ఫ్యాక్టర్ కానున్న చలమల

**తాను గెలవలేకున్నా... ఇతరులను గెలిపించే ఛాన్స్**

**పెద్ద ఎత్తున చేరికలను ప్రోత్సహిస్తున్న నియోజకవర్గంలో బలపడని బిజెపి**

**పాత, కొత్త నేతల మధ్య సమన్వయం సాధించడంలో మండల స్థాయి ఇన్చార్జిలు విఫలం**

**ఎవరికీ వారే యమునా తీరే అన్నట్టుగా పరిస్థితి**

**ప్రజల్లోను, పార్టీ కార్యకర్తల్లోనూ ఆర్థిక సహాయం పై భారీ అంచనాలు...**

**చలమల అందుకుని గెలుపు తీరం దాటేనా?**

( వార్త మిర్రర్ - సంస్థాన్ నారాయణపురం )

అసెంబ్లీ ఎన్నికల్లో మునుగోడు అసెంబ్లీ సెగ్మెంట్లో బిజెపి అభ్యర్థి చలమల కృష్ణారెడ్డి డిసైడింగ్ ఫ్యాక్టర్ కానున్నారని వాదనలు వినిపిస్తున్నాయి. ఈ ఎన్నికల్లో తాను గెలవలేకపోయినా, ఇతరులను గెలిపించే ఛాన్స్ ఆయనకు ఉందని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. చలమల కృష్ణారెడ్డి తన ఓటు బ్యాంకును ఎంతగా పెంచుకుంటే అంతగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని ఓటమికి దగ్గరగా తీసుకువెళ్తారనే వాదనలు వినిపిస్తున్నాయి. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా బిజెపికి మొదటి నుంచి ఆశించిన స్థాయిలో ఓటు బ్యాంకు లేదు. అయితే ఉప ఎన్నికల్లో బిజెపి తరఫున కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బరిలోకి దిగడంతో, ఆ పార్టీ ఓటు బ్యాంకు అమాంతం పెరిగి, కాంగ్రెస్ ఓటు బ్యాంకు అద పాతాళానికి పడిపోయింది. ఇప్పుడదే రాజగోపాల్ రెడ్డి బీజేపీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేయాలని భావించిన చలమల కృష్ణారెడ్డి, బిజెపి పంచన చేరి బరిలోకి దిగారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు బ్యాంకును ప్రతిపక్షాలుగా వీరిద్దరే పంచుకునే అవకాశాలు ఉన్నాయి. అయితే రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ గాలి వీస్తున్న తరుణంలో మునుగోడు లో రాజగోపాల్ రెడ్డికి విజయ అవకాశాలు మెండుగానే ఉన్నాయంటున్నారు. బిజెపి అభ్యర్థిగా చలమల కృష్ణారెడ్డి ఎన్ని ఓట్లను సాధించగలరనే చర్చ నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతోంది. బిజెపికున్న సాంప్రదాయ ఓట్లకు అదనంగా 10 నుంచి 15 వేల ఓట్లను ఆయన సాధించగలిగితే, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విజయం సాధించడం కష్టమేనని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. ఇకపోతే నియోజకవర్గ వ్యాప్తంగా చలమల కృష్ణారెడ్డి తన ఆర్థిక బలంతో పెద్ద ఎత్తున చేరికలను ప్రోత్సహిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన శ్రేనులే ఎక్కువగా బిజెపి వైపు ఆకర్షితులవుతున్నారు. దీనికి కారణం లేకపోలేదని, బిజెపిలో చేరితే ఆర్థికంగా సహాయం చేస్తున్నారన్న టాక్ వినిపిస్తోంది. చలమల కృష్ణారెడ్డి ఎంతగా శ్రమించి చేరికలను ప్రోత్సహిస్తున్నప్పటికీ, నియోజకవర్గంలో బిజెపి పెద్దగా బలపడినట్లు కనిపించడం లేదు. దీనికి తోడు బిజెపిలోని పాత నాయకులను, కార్యకర్తలను సమన్వయం చేసుకొని చలమల కృష్ణారెడ్డి వర్గం ప్రచార పర్వం లో ముందుకు సాగడంలో ఘోరంగా విఫలమవుతుందన్న వాదనలు వినిపిస్తున్నాయి. బిజెపి పాత నాయకులను, చలమల కృష్ణారెడ్డి వెంట కాషాయ కండువా కప్పుకున్న వారిని సమన్వయం చేసి ఏకతాటి పైకి తీసుకురావడంలో మండల నియోజకవర్గ ఇన్చార్జింగా వ్యవహరిస్తున్న వారు పూర్తిగా ఫెయిలయినట్టు తెలుస్తోంది. దీనితో ప్రచారానికి ఇంకా ఐదు రోజులే గడువు ఉన్నప్పటికీ, కాషాయ శ్రేణులు ప్రచార పర్వంలో వెనుకంజలోనే ఉన్నారంటున్నారు.. బిజెపిలో ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా పరిస్థితి నెలకొనడంతో ఆశించిన స్థాయిలో చలమల కృష్ణారెడ్డి ఓట్లను రాబట్టగలరా అన్న సందేహాలు నెలకొన్నాయి. దీనికి తోడు ప్రజల్లోను, పార్టీ కార్యకర్తలనూ రాజకీయ పార్టీల అభ్యర్థులు భారీ ఎత్తున సహాయం చేస్తారనే అంచనాలు నెలకొన్నాయి. ఈ అంచనాలను చేరుకొని చలమల కృష్ణారెడ్డి ఓట్లను రాబట్టగలరా అన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి.

**కాంగ్రెస్ లో తానే నియమించిన మండల పార్టీ అధ్యక్షులను చలమల ఎందుకు ప్రభావితం చేయలేకపోయారు?**

**బిజెపిలో చేరుతున్న వారంతా ఎన్ని ఓట్లను ప్రభావితం చేయగలరు??**

**అసెంబ్లీ ఎన్నికల్లో ఓడితే చలమల రాజకీయ భౌతవ్యం ఏమిటి?? అనే అంశాలపై విశ్లేషణాత్మక కథనం రేపటి వార్త మిర్యాల దినపత్రికలో...**

## నేడు ప్రియాంక, రేపు రాహుల్

రెండు రోజుల పాటు ప్రియాంక పర్యటన

మూడు నియోజకవర్గాల్లో రాహుల్‌గాంధీ సభలు

హైదరాబాద్, నవంబరు 23 : రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు వారం రోజులే ఉండడంతో కాంగ్రెస్ పార్టీ ప్రచార జోరు పెంచింది. శుక్ర, శనివారాల్లో ఏఐసీసీ అగ్రనాయకురాలు ప్రియాంకాగాంధీ, శనివారం ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాం?ధీ తెలంగాణలో ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొననున్నారు. ప్రియాంకాగాంధీ శుక్రవారం ఉదయం 11 గంటలకు పాలకుర్తిలో జరిగే విజయభేరి సభకు హాజరవుతారు. అనంతరం 1.30 గంటలకు హుస్నాబాద్, 3 గంటలకు కొత్తగూడెం సెగ్మెంట్లలో ప్రచార సభల్లో పాల్గొంటారు. రాత్రి ఖమ్మంలో బస చేసి 25న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో రోడ్‌షోలలో, అనంతరం సత్తుపల్లి, మధిర..లలో జరిగే కార్నర్ మీటింగ్‌లలో పాల్గొననున్నారు.



## చిన్న చిన్న లోపాలు సహజం

- కాళేశ్వరంపై ప్రతిపక్షాలది రాద్ధాంతమే: కేటీఆర్
- తెలంగాణ ప్రజల దశాబ్దాల కలను సీఎం కేసీఆర్ సాకారం చేశారు
- నేడు తలసరి ఆదాయంలో దేశంలోనే నంబర్‌వన్ స్థానంలో తెలంగాణ ఉంది
- సాగు నీటి ప్రాజెక్టుల కోసం లక్ష 70 వేల కోట్లు ఖర్చు పెట్టిన కొత్త ప్రోజెక్ట్‌లు కట్టాం



హైదరాబాద్:

నీళ్లు, నిధులు, నియామకాలకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ తొమ్మిన్నరేళ్లలో తగిన న్యాయం చేసిందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారకరామా రావు అన్నారు. గురువారం హైదరాబాద్ బేగంపేటలోని ఓ హోటల్‌లో.. తొమ్మిది న్నరేండ్ల తెలంగాణ ప్రస్థానం పేరిట మీడియాకు ప్రజంటేషన్ ఇచ్చారాయాన. ఈ సందర్భంగా.. తెలంగాణ అభివృద్ధి విషయంలో ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలకూ కేటీఆర్ స్పందించారు. తెలంగాణ ప్రజల దశాబ్దాల కలను సీఎం కేసీఆర్ సాకారం చేశారు. నేడు తలసరి ఆదాయంలో దేశంలోనే నంబర్‌వన్ స్థానంలో తెలంగాణ ఉంది. సాగు నీటి ప్రాజెక్టుల కోసం లక్ష 70 వేల కోట్లు ఖర్చు

## బిసిలకు రాజ్యాధికారం రావాలంటే బిజెపి అధికారంలోకి రావాలి

వారసిగూడ రోడ్ షో సభలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

సికింద్రాబాద్

బిసిలకు రాజ్యాధికారం రావాలంటే బిజెపి అధికారంలోకి రావాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. సికింద్రాబాద్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి మేకల సారంగా పాణి ని గెలిపించాలని కోరుతూ బౌద్ధ నగర్ డివిజన్ లో నిర్వహించిన రోడ్ షో లో ఆయన పాల్గొని మాట్లాడారు. డివిజన్లలో ను ఎల్ నారాయణ నగర్ నుంచి ప్రారంభమైన రోడ్ షో భారీ ర్యాలీ వారసిగూడ చౌరస్తా వరకు కొనసాగింది. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ బీసీలకు ప్రాతినిధ్యత ఇచ్చిన మొదటి పార్టీ బీజేపి అని, ప్రధాని మోడీ బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అని పేర్కొన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబ పాలన నడుస్తుందని,బీజేపి అధికారంలోకి రాగానే బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి సీఎం అవుతారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రధాని మోడీ వైద్య సహాయం కోసం రూ. 5 లక్షలు ను ఈ రాష్ట్రానికి రాకుండా కెసిఆర్ కెసిఆర్ అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చాక పొదుపు సంఘాలకు వడ్డీ లేకుండా





## ఇండియన్ ఆయిల్ నీ ప్రారంభించిన తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

చిట్యాల వార్తా మిర్రర్:నల్గొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రం పల్లి గ్రామంలో శ్రీ బాలాజీ ఫిల్లింగ్ స్టేషన్ ( ఇండియన్ ఆయిల్ ) ను నేడు ప్రారంభోత్సవం చేసిన తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి , ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమ వెంకటేశ్వర్లు , బి ఆర్ యస్ సీనియర్ నాయకులు రాచకొండ కృష్ణయ్య ,రత్నం నర్సింహా , మాదగోని శివ శంకర్ ,యండి వాజీద్ ,రవి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు .



## ఒక్క అవకాశం ఇవ్వండి ఉప్పల్ ను అభివృద్ధి చేసి చూపిస్తా

కాప్రా,వార్త మిర్రర్,నవంబర్23: ఒక్కసారి అవకాశం ఇవ్వండి ఉప్పల్ అభివృద్ధి చేసి చూపిస్తానని బిఆర్ఎస్ అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డి ఓటర్లను కోరారు.గురువారం ఏఎస్ రావు నగర్ డివిజన్ లో ఇంటింటికి ప్రచారం చేపట్టారు.పలు సమస్యల గురించి విన్నవిస్తూనే,కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి చెందిందన్నారు.ఒకప్పటి తెలంగాణకు ఇప్పటి తెలంగాణకు చాలా వ్యత్యాసం ఉందన్నారు. కేసీఆర్ మూడవసారి ముఖ్యమంత్రి అయితే భవిష్యత్ తరాలకు మంచి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ,నియోజకవర్గంలో బండారి లక్ష్మారెడ్డి కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపిస్తామని కాలనీవాసులు తమ సంపూర్ణ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తనకు మద్దతు తెలిపిన అసోసియేషన్ వారికి ధన్యవాదాలు తెలిపారు.తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలన్నింటినీ ఎన్నికల తర్వాత పూర్తి చేస్తామంటూ,అందుకు ఉప్పల్ నియోజకవర్గంలో కారు గుర్తుకు ఓటేసి తనని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సోమ శేకర్ రెడ్డి,స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేకర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామరావు,పావని,డివిజన్ ప్రెసిడెంట్ కాసం మహిపాల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి కుమార బాలరాజ్, నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## సబితా ఇంద్రారెడ్డికి భూదేవికి ఉన్నంత ఓపిక

### మహేశ్వరం నియోజకవర్గంలో సబితా గెలుపు ఖాయమయింది

### రూ.2వేల కోట్ల వ్యయంతో పట్టణ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి

### సబితా ఇంద్రారెడ్డిలో దర్పం లేదు.. సాధరణ వ్యక్తిగానే ప్రజల్లో మమేకం

### మహేశ్వరం ప్రజా ఆశీర్వాధ సభలో సీఎం కేసీఆర్? ప్రసంగం

వార్త మిర్రర్ నవంబర్ 23 : నిరంతరం ప్రజల మధ్య ఉండి పనిచేసే గొప్ప ఎమ్మెల్యే మీ నియోజకవర్గంలో ఉందని బీఆర్?ఎస్ అధినేత, సీఎం కేసీఆర్? ప్రజలకు సూచించారు. నియోజకవర్గంలోని సమస్యను వ్యక్తిగత శ్రద్ధతో పరిష్కారించేందుకు కృషి చేస్తోందన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్?పేట్ కార్పోరేషన్? పరిధిలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాధ సభలో సీఎం కేసీఆర్? ప్రసంగించారు. కాంగ్రెస్? ప్రభుత్వ హాయంలో నాలాలు కబ్జాలకు గురికావడంతో బడంగ్?పేట్?, మీర్?పేట్?, జల్?పల్లి ప్రజలు వర్షాకాలంలో ముంపునకు గురైతున్నారని గుర్తు చేశారు. ఈ మున్సిపాలిటీలోని ప్రజలు ముంపునకు గురికాకుండా ఉండేందుకు నాలాల పునరుద్దరణతో పాటు, చెరువుల సుందరీకరణ చేపట్టాలని సబితా ఇంద్రారెడ్డి పట్టుబట్టి నిధులు తీసుకొచ్చిందని సీఎం కేసీఆర్? తెలిపారు. హైదరాబాద్?కు అతిసమీపంలోనున్న మున్సిపాలిటీల్లో తీవ్రంగా తాగునీటి సమస్య ఉందని సబితా తమ దృష్టికి తీసుకొచ్చిందని సీఎం అన్నారు. సబితా ఇంద్రారెడ్డి పుణ్యమా అని నగర శివారుల్లోని ప్రాంతాలన్నింటికి రూ.670కోట్ల వ్యయంతో నీటి కష్టాలు తీర్చడంతో పాటు రూ.వెయ్య కోట్లతో నాలాల పునరుద్దరణ చేశామన్నారు. విద్యాశాఖ మంత్రిగా ఉన్న సబితా నియోజకవర్గంలో ఇంటర్?, డిగ్రీ, లా కాలేజీ, డిగ్రీ కాలేజీలతో మెడికల్? కాలేజీల ఏర్పాటుతో ఎడ్యూకేషన్? హాబ్?గా తీర్చిరాని సీఎం కేసీఆర్? కొనియాడారు.తుక్కుగూడలో 60 పరిశ్రమలు తీసుకొచ్చి నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తుందని సీఎం అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతమైన కందుకూర్? మండల పరిధిలో మెడికల్? కాలేజీతో పాటు 450 పడుకల ఆసుపత్రిని ఏర్పాటుకు కృషి చేసిందన్నారు. ఈ విధంగా మహేశ్వరం నియోజకవర్గంలో తమదైన శైలిలో అభివృద్ధి చేసిందన్నారు. రాష్ట్ర మంత్రిగా పనిచేస్తున్నప్పటికి దర్పం లేకుండా క్రమశిక్షణగల సాధారణ వ్యక్తిగా ప్రజల్లో మమేకమై పనిచేస్తున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అని కితాబ్? ఇచ్చారు. ఇలాంటి ఎమ్మెల్యేను గెలిపించుకోవాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. వర్షం పడుతున్న వెనక్కి తగ్గకుండా సభకు హాజరైన ప్రజలను చూస్తే మహేశ్వరంలో సబితామ్మ గెలుపు ఖాయమైనట్లేనని సీఎం కేసీఆర్? అన్నారు.రూ.2వేల కోట్లతో నియోజకవర్గం అభివృద్ధి.. బీఆర్?ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డిసీఎం కేసీఆర్? నాయకత్వంలో నియోజకవర్గానికి రూ.2వేల కోట్ల నిదులు తీసుకొచ్చానని మహేశ్వరం బీఆర్?ఎస్? ఎమ్మెల్యే అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ప్రభుత్వం సంక్షేమం ప్రతి గడపకు అందించిన చరిత్ర కేసీఆర్?కే దక్కుతుందన్నారు. నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారానికి సీఎం అదనపు నిధులు ఇవ్వడంతోనే అభివృద్ధి సాధ్యమైయిందన్నారు. పట్టణ ప్రాంతంలోని కాలనీలు ముంపునకు గురైన ప్రజల సమస్యలు పరిష్కారించామన్నారు. విద్యా, వైద్యంతో పాటు ఇరుకైన రోడ్లను విస్తరించి అభివృద్ధి చేశామని గుర్తుచేశారు. మూడో సారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్న కేసీఆర్?కు ముందోస్తుగా అభినందనలు తెలియజేస్తున్నాము.



## ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఇండిపెండెంట్ అభ్యర్థి కందడి మణిపాల్ రెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కందాడి మణిపాల్ రెడ్డి ఆలేరు నియోజకవర్గంలో ప్రచారాన్ని ఉదృతం చేశారు ప్రతిరోజు ఏదో ఒక వినూత్న ప్రచారాలు చేస్తూ ఈరోజు ప్రజలతో మాట్లాడుతూ "డబ్బుకు "మద్యానికి "ఓట్లు వేసి నియోజకవర్గ అభివృద్ధికి అడ్డుగా నిలవద్దని మీ మనిషిగా మీకోసం పనిచేసే నన్ను ఆశీర్వదించాలని అన్నారు మణిపాల్ రెడ్డిని నమ్మి "మైకు గుర్తుకు" ఓటు వేయాలని తెలిపారు ప్రభుత్వంతో పోరాడితేనే నియోజకవర్గ అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు ప్రభుత్వ మెడలు వంచి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు స్వతంత్ర అభ్యర్థి కందడి మణిపాల్ రెడ్డి

## భువనగిరిలో స్పీడ్ పెంచిన కారు డీలపడ్డ కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నలబోలు నరసింహ



వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 23 యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ డీలపడిందని కారు గుర్తు స్పీడ్ పెంచి ప్రజల్లో దూసుకుపోతున్నదని బీ ఆర్ ఎస్ పార్టీ,సీనియర్ నాయకులు,నలబోలు నరసింహ అన్నారు వలిగొండ మండల కేంద్రంలోని గురువారం బీఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ స్పీడ్ పెంచడంతో కాంగ్రెస్ పార్టీ దిమ్మ తిరిగి డీల పడిపోయిందని ఆయన అన్నారు,ఇక బీఆర్ఎస్ పార్టీ పైళ్లశేఖర్ రెడ్డి విజయాన్ని ఆపడం ఎవరి తరం కాదని ఆయన జోస్యం చెప్పారు,ఈ కార్యక్రమంలో కీసర్ల సత్తిరెడ్డి పబ్బు నరసింహ కీసర మహేందర్ రెడ్డి ఏనుగు అంజిరెడ్డి మల్లారెడ్డి మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.






## వలిగొండ పట్టణంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కుంభం

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 23యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణంలోని సాయి నగర్,మార్కెట్ రోడ్ లో గురువారం రోజున భువనగిరి,నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల ప్రచారంనిర్వహించారు,కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను వార్డు ప్రజలకు వివరిస్తూ చేయి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు,పహిల్వాన్ పురం గ్రామ కాంగ్రెస్ నాయకులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలవాలని పహిల్వాన్ పురం గ్రామ బొడ్రాయి నుండి వలిగొండ పట్టణంలోని రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయం వరకు పాదయాత్ర నిర్వహించగా వారికి అనిల్ కుమార్ రెడ్డి స్వాగతంపలికారు,పాదయాత్ర చేసిన వారికి రిటైర్డ్ ఉపాధ్యాయులు, మాజీ సైనికులు సంఘీభావం తెలిపి కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలికారు,ఈ కార్యక్రమంలో మండల,గ్రామ ప్రజాప్రతినిధులు, కమిటీ సభ్యులు, కాంగ్రెస్,సిపిఐ,టీడీపీ నాయకులు, కార్యకర్తలు,యూత్ కాంగ్రెస్,ఎన్ ఎస్ యు ఐ మహిళా విభాగం, వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా ఆశీర్వాద సభ సక్సెస్ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా తరలివచ్చి

### విజయవంతం చేసిన గులాబీ సైన్యానికి ధన్యవాదాలు సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం వార్త మిర్రర్ నవంబర్ 23 : వర్షాన్ని సైతం లెక్కచేయకుండా తరలివచ్చి మహేశ్వరం నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభ విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి,విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి గారు ధన్యవాదాలు తెలిపారు.అంచనాలకు మించి స్వచ్ఛందంగా తరలి వచ్చి సక్సెస్ చేసిన గులాబీ సైన్యానికి సబితమ్మ ధన్యవాదాలు తెలిపారు. మేయర్,ఎంపీపీ, జడ్పీటిసిలు, కార్పొరేటర్లు,కౌన్సిలర్లు,పార్టీ డివిజన్,కార్పొరేషన్, మునిసిపాలి టీలు,మండల,గ్రామ కమిటీల అధ్యక్షులు,కార్యవర్గాలు,అనుబంధ సంఘాల అధ్యక్షులు,కార్యవర్గాలు, ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు,వార్డు,సొసైటీ,మార్కెట్,రైతు బంధు,చైర్మన్లు, అధ్యక్షులు,డైరెక్టర్లకు ధన్యవాదాలు తెలిపారు. వర్షాన్ని సైతం పట్టించుకోకుండా వచ్చి చివరి వరకు ఉన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు,ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, యువత,ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు.



## టిపిఆర్ లోగో తో లాలాపేట్ లో ప్రచారం నిర్వహించిన బీఆర్ఎస్ శ్రేణులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 23.. సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రచారానికి సీనియర్ నాయకులు గుండెల్లి మధుకర్ వార్డు మెంబర్ యాదగిరి,శివ ఆధ్వర్యంలో టి పీఆర్ సేన పేరుతో లోగోను తయారుచేసి ప్రచారాన్ని నిర్వహించారు. ముచ్చటగా మూడోసారి హ్యాట్రిక్ విజయం పద్మ రావు గౌడ్ సాధిస్తారని గుండెల్లి మధుకర్ ధీమా వ్యక్తం చేశారు. ప్రజల ఆదరణ చూస్తుంటే మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందనే ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వంజరి వెంకటేష్,సాయి సాగర్ తో పాటు పాల్గొన్నారు.

## మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా హరివర్ధన్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,వార్త మిర్రర్,నవంబర్23:మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డిని ఏసిసిసి ప్రతినిధి రాష్ట్ర ఇంచార్జ్ మాణిక్రావు టాక్రే నియమించారు.ఈ సందర్భంగా సింగ్ రెడ్డి హరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా తనను నియమించి నందుకు ఏఐసీసీ అగ్రనాయకులు సోనియా గాంధీ,రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీ,ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే,రాష్ట్ర ఇంఛార్జ్ మాణిక్ రావు ఠాక్రే,టిపిసిసి అధ్యక్షులు అనుముల రేవంత్ రెడ్డి,కే.సి. వేణుగోపాల్,మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ ఢంకా మ్రోగిస్తుందని,ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ వైపు ఉన్నారని అన్నారు.జిల్లాలో పార్టీ బలోపేతానికి తన శక్తివంచన మేరకు కృషి చేస్తానని,అభ్యర్థుల గెలుపుకు పాటుపడతానని అన్నారు.ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో ఓటర్లు అందరూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తు పై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.



## మెట్టుగూడా లో విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్

### 6 గ్యారంటీలను ప్రజలు విశ్వసిస్తున్నారు.. ఆదం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 23.... మెట్టుగూడ డివిజన్ లో సికింద్రాబాద్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పాదయాత్ర ను నాయకులు, కార్యకర్తలతో కలిసి మెట్టుగూడ డివిజన్ లో నిర్వహించారు. ఈ పాదయాత్ర ఏపీ రైస్ ఆలుగడ్డ బావి నుండి మొదలై మెట్టుగూడ డివిజన్ తదితర బస్తీల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదం సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఇంటింటికి బీఆర్ఎస్ చేసిన అక్రమాలు, బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలు, ఎత్తిచూపు తూ కాంగ్రెస్ పార్టీ సోనియాగాంధీ ఇచ్చిన ఇచ్చిన ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరిస్తూ తనను గెలిపించాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ నియోజకవర్గ%శీ% అభివృద్ధికి ఎలాంటి పనులు చేయలేదని ఆదం సంతోష్ కుమార్ ఆరోపించారు. తనను గెలిపిస్తే స్థానిక సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేట్ ఆద%శీ% ఉమాదేవి, వెన్ను నర్సింగరావు, వాదుద్దీన్, జయరాజ్, భిన్న, బిల్లు, పృథ్వీరాజ్, శిల్పాచారి, పాల్గొన్నారు.



## సికింద్రాబాద్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి సారంగపాణి కి మద్దతుగా ప్రచారం నిర్వహించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

### .ప్రజలకు ఉద్యోగాలు ఇండ్లు రావాలంటే కేసీఆర్ పోయి బిజెపి రావాలి మంత్రి కిషన్ రెడ్డి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 23... బిజెపి సికింద్రాబాద్ అభ్యర్థి మేకల సారంగపాణి కి మద్దతుగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వారాసిగూడ చౌరస్తాలో నిర్వహించిన రోడ్ షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ సికింద్రాబాద్ సమగ్ర అభివృద్ధి కోసం మేకల సారంగపాణిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు .ఓటు వేసే ముందు అందరూ ఆలోచించించాలన్నారు.కేసీఆర్ 10 ఏళ్లుగా మనల్ని ఏలుతున్నారని దుబ్బాక, హుజూరాబాద్. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ప్రజలు బీజేపీని బ్రహ్మాండంగా గెలిపించి బీఆర్ఎస్ ను ఓడించారని గుర్తు చేశారు.ఈ ఎన్నికల్లో కూడా బీజేపీ గెలవాల్సిన అవసరం ఉందన్నారు.తెలంగాణ ప్రజలు కేసీఆర్ కి బానిసలు అనుకుంటున్నాడా?

తెలంగాణ తెచ్చుకుంది కేసీఆర్ కుటుంబం కోసమా అని ప్రశ్నించారు.పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తా అని చెప్పి మోసం చేశాడు.పేదలెవరికి ఇళ్లు రాలేదు.. ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి, దళిత బంధు ఇస్తానని మోసం చేశాడని ఆరోపించారు.ఇసుక మాఫియా, భూ కబ్జాలు, లిక్కర్ మాఫీయాగా మారి ప్రజా దనాన్నిదో చుకుంటున్నారన్నారు. బీఆర్ఎస్ నేతలు ప్రజలకు ఉద్యోగాలు, ఇళ్ళు రావాలంటే కేసీఆర్ పోవాలి బీజేపీ రావాలన్నారు.నరేంద్ర మోడీ ఉచిత బియ్యం ఇస్తున్నారు. ఇంకా 5 ఏళ్ళ వరకు ఇస్తారని, బీజేపీ ప్రభుత్వం వస్తే అందరికి రేషన్ కార్డులు ఇస్తాం వైద్యం కోసం మోడీ ప్రభుత్వం రూ. 5 లక్షల ఇస్తుంది దాన్ని కేసీఆర్ అడ్డుకుంటున్నారని ఆరోపించారు. అధికారం లోకి వస్తే పేదల అందరికి ఏడాదిలో 4 సిలిండర్లు ఫ్రీ గా ఇస్తామని,పొదుపు సంఘాలకు వడ్డీ లేకుండా రూ. 20 లక్షల రుణాలు ఇస్తామన్నాడు. బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ అభ్యర్థి ముఖ్యమంత్రి ప్రమాణం చేస్తాడన్నారు.బీసీలకు రాజ్యాధికారం కావాలంటే బీజేపీ రావాలి భారీ మెజార్టీతో సారంగపాణిని గెలిపించాలన్నారు.ఎస్సీ వర్గీకరణను కూడా బీజేపీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



## బిఆర్ఎస్ లో చేరిన అల్లిపూర్ విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 23రాయికల్ మండల%శీ% అల్లిపూర్ గ్రామానికి చెందిన విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పోలాస సురేష్,ఉపాధ్యక్షులు రాము, ప్రధాన కార్యదర్శి రమేష్, మరియు కార్యవర్గ సభ్యులు మనోజ్ మనిష్, శేఖర్, రమేష్ ,నరహరి, చంద్రశేఖర్ ,రమణ ,మధు తదితరులు బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ నివాసంలో పార్టీలో చేరగా కండువా వేసి ఆహ్వానించిన శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మోర విజయలక్ష్మి వెంకటేష్, పిఏసిఎస్ చైర్మన్ రాజలింగం, మండల కో ఆప్షన్స్ సభ్యులు ముఖీద్, మండల పార్టీ ఉపాధ్యక్షులు మహేష్,సంజీవ రావు, పాల్గొన్నారు.



## చర్లపల్లి లో అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణం

కాప్రా,వార్త మిర్రర్,నవంబర్23:చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఈసీనగర్ వద్ద సర్వే నెంబర్186/4 లలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. ఎన్నికల నేపథ్యంలో టౌన్ ప్లానింగ్ అధికారులు బిజీ బిజీగా ఉండడంతో ఇదే అదునుగా భావిస్తూ రాత్రి రాత్రి నిర్మాణాలు చేపడతారు.అక్రమ నిర్మాణాల వల్ల జిహెచ్ఎంసి కి రావాల్సిన ఆదాయానికి భారీ స్థాయిలో గండి పడుతుంది.జిహెచ్ఎంసి నుంచి అనుమతులు లేకుండా,సర్కిల్ ఆదాయానికి గండి కొడుతూ చేపడుతున్న అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



## ఎక్సైజ్ తనిఖీలో నాటు సారాయి పట్టివేత

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 23రాయికల్ మండలం ఉప్పుమడుగు శివారులో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించగా కుంచపు మహేష్ తన ద్విచక్ర వాహనంపై 15 లీటర్ల నాటు సారాయి తరలిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్టు జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ సీఐ అశోక్ కుమార్ తెలిపారు అదేవిధంగా ఉప్పుమడుగు అటవీ ప్రాంతంలో అక్రమంగా నిల్వ ఉంచిన 900 లీటర్ల బెల్లం ధ్వంసం చేసి 20 లీటర్ల నాటు సారాయి ని పట్టుకున్నట్టు సిఐ తెలిపారు. ఇట్టి దాడులలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరి %శీ%డెంట్ చంద్రభాను నాయక్, సీఐ అశోక్, కుమార్, సిబ్బంది మోహన్ లాల్, గట్టయ్య, చంద్రశేఖర్, సుమలత పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రచారంలో మానికేశ్వరి నగర్ నాయకుల విస్తృత ప్రచారం

### అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్ గెలుపు కోసం ఇంటింటికి తిరుగుతూ మేనిఫెస్టో పంపిణీ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 23.. సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్ గెలుపు కోసం మాణికేశ్వర్ నగర్ కు చెందిన కాంగ్రెస్ నాయకులు వరికుప్పల రవి, వేముల శ్రీనివాస్, లాజరస్, బోదాసు నరసింహ, పి. శంకర్, కుమార్, లింగ, సతీష్ తో పాటు పలువురు కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల తో రూపొందించిన మేనిఫెస్టోలను ఇంటింటికి పంచుతూ అభ్యర్థి ఆదం కు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. మార్పు కోసం అభివృద్ధి కోసం కాంగ్రెస్ ను గెలిపించాలని వారు ప్రచారం నిర్వహించారు.



## జోరు వానలో కూడా హెూరెత్తిన కుంభం ప్రచారం

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 23యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా తరలివచ్చిన బీసీ కాలనీప్రజానీకం,గురువారంరోజునభువనగిరి,నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి పట్టణంలోని బీసీ కాలనిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు,మమ్మల్ని ఆశీర్వదించి ఒక్కసారి తనకు అవకాశం ఇచ్చి కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు,జోరు వానని సైతం లెక్క చేయకుండా వందల సంఖ్యలో ప్రజలుతరలివచ్చారు,ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మండల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున మహిళలు తదితరులు పాల్గొన్నారు



## ఎన్నికల ప్రచారంలో దూకుడు పెంచిన ఎమ్మెల్యే పైళ్ళ

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 23యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెల్వర్తి,కేర్చిపల్లీ, మొగిలిపాక, తుర్కపల్లి,జంగారెడ్డి పల్లి,పులిగిల్ల, గోలిగూడెం, గ్రామాలలోఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ళశేఖర్ రెడ్డి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గత తొమ్మిది ఏళ్ల కాలంలో చేసిన అభివృద్ధి ఏంటో ప్రజలకు తెలుసు అని భువనగిరి నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి ఏంటో కూడా తెలుసని తెలంగాణ ఏర్పడక ముందు ఇక్కడ జీవన విధానం ఎలా ఉందో తెలంగాణ ఏర్పడ్డాక ఈ తొమ్మిదేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధి ఏంటో మీరు గమనించాలని అన్నారు,కెసిఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి ఎన్నో సంక్షేమ పథకాలు బడుగు బలహీన వర్గాల వారికి మధ్యతరగతి కుటుంబాల వారికి ఎంతో మేలు చేశాయని రాబోయే రోజుల్లో ఇంకా సరికొత్త పథకాలను కేసీఆర్,ప్రవేశపెట్టబోతున్నారని వారు అన్నారు,మరొకసారి అవకాశం ఇస్తే భువనగిరి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తానని,మమ్మల్ని ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు,ఈ కార్యక్రమంలో మండల నాయకులు ప్రజాప్రతినిధులు ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు మహిళా సంఘాల వారు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ములుగు జిల్లాకు సీఎం రాక

### ములుగు లో ప్రజా ఆశీర్వాద సభకు




వార్త మిర్రర్ ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 23.ములుగు జిల్లా కేంద్రంలోని తంగేడి స్టేడియం వద్ద సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు ఏర్పాట్లు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి ఈ సందర్భంగా తెలంగాణ రెడ్ కోర్ట్ చైర్మన్ సతీష్ రెడ్డి మాట్లాడుతూ సుమారు లక్ష మంది ప్రజలు కార్యకర్తలు హాజరయ్యే అవకాశం ఉందని ఈ సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా బారికెట్లు, సభాస్థలంను ఏర్పాటు చేస్తున్నామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. మధ్యాహ్నం 2 గంటల సమయంలో సీఎం కేసీఆర్ హెలిక్యాప్టర్ ద్వారా ప్రజా ఆశీ ర్వాద సభకు హాజరవుతారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు, నేటి సభతో టిఆర్ఎస్ గెలుపు ఖాయమని 40 నుంచి 50 వేల మెజారిటీతో బడే నాగజ్యోతి గెలుస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ సభకు విచ్చేస్తున్న ప్రజలకు ట్రాఫిక్ అంతరాయం లేకుండా,వాహనాలు నీరు, సౌలభ్యాలను ముందే సమకూరుస్తున్నామని ఆయన తెలిపారు. జిల్లాలోని ప్రజలు అందరూ ఈ సభాస్థలికి క్షేమంగా చేరుకునే విధంగా కార్యకర్తలు ఇన్చార్జులు భాద్యతగా వ్యవహ రించాలని వాళ్లకి ఇలాంటి ఇబ్బందులు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నమని అన్నారు.



## మేడిపల్లి మరియు భీమారం మండలంలోని వివిధ గ్రామాలలో పర్యటించిన వికాస్ రావు

వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి, నవంబర్ 23:జగిత్యాల జిల్లా మేడిపల్లి మరియు భీమారం మండలంలోని వివిధ గ్రామాల్లో వేములవాడ నియోజకవర్గ బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వికాస్ రావు గురువారం రోజున పర్యటించారు. వికాస్ రావును గ్రామ మహిళలు మంగళహారతులతో మరియు బతుకమ్మ పాటలు పాడుతూ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వికాస్ రావు మాట్లాడుతూ నేను బిజెపి పార్టీ లోకి రాకముందే అనేక సేవా కార్యక్రమమును చేశాను. ఎంతోమంది నిరుద్యోగులకు ఉపాధి మార్గాన్ని కలిగించాను. మరియు బిజెపి ప్రభుత్వం విడుదల చేసిన మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరించి వికాస్ రావు చెప్పాడు. నన్ను ఈసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే వేములవాడ నియోజకవర్గ ప్రజలకు మరింత సేవ అందిస్తానని వికాస్ రావు ఈ విధంగా మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేములవాడ నియోజకవర్గ బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చెన్నమనేని వికాస్ రావు, మేడిపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు ముంజ శ్రీనివాస్, గోవిందారం గ్రామ సర్పంచ్ కారండ్ల మధుకర్ ,అన్నాడి జలపతి రెడ్డి , ఖ్యాతం దశరథ రెడ్డి ,జగన్మోహన్ రెడ్డి ,మైనేని తిరుమలరావు మరియు మండలంలోని వివిధ గ్రామాల బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సొంత గొట్టికి చేరిన మన్నెగూడ తాండ వాసులు

వార్త మిర్రర్ జడ్చర్ల నవంబర్ 23:బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై బాలానగర్ మండలంలోని మన్నెగూడ తండాకు చెందిన 100 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు. గురువారం రాజాపూర్ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ ఆఫీసులో వీరికి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన యువ నేత చించోడు అభిమన్యు రెడ్డి. ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు 55 సంవత్సరాలుగా తండాలను ఏమాత్రం పట్టించుకోలేదని బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతే తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా గుర్తించి రవాణా సౌకర్యాలతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలను గిరిజనులను దృష్టిలో పెట్టుకుని చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి వెంటే మేమంతా అంటూ అందుకే పార్టీలో చేరినట్లు రాజు నాయక్ తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేసి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.




## అమలు కానీ హామీలతో ప్రజల చెవిలో పూలు పెడుతున్న బిఆర్ఎస్

### ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్

### బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ భోగ శ్రావణి

వార్త మిర్రర్ రాయికల్/ సారంగాపూర్ ప్రతినిధి నవంబర్ 23 ఈ సందర్భంగా భోగ శ్రావణి మాట్లాడుతూ రాజ్యాధికారం మన చేతిలో ఉన్నప్పుడు మనం అడుక్కునే పరిస్థితి మనకెందుకు..?తెలంగాణ సాధన కోసం ఎంతో మంది యువకులు ప్రాణత్యాగం చేశారని వారి ఆకాంక్షలు నెరవేర్చడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.రైతులకు అండగా ఉంటామని ప్రకటిస్తూనే వరి ధాన్యంలో కోత విధించి రైతుల చెవిలో పూలు పెట్టిందన్నారు. డబుల్ బెడ్ రూమ్ హామీ ఇచ్చి ఆ హామీ నెరవేర్చకుండా నిరుపేదల మోసం చేసిందన్నారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ తన ఓటు బ్యాంకు రాజకీయాలను చేస్తూ ఒకే వర్గానికి లబ్ధి చేకూరేలా మేనిఫెస్టోను రూపొందించి మెజార్టీ ప్రజల ఆకాంక్షలను గాలికి వదిలేసిందన్నారు. భారతీయ జనతా పార్టీ కుల,మత, వర్గ బేధాలు లేకుండా సకల జనుల సౌభాగ్యం, అభివృద్ధి ధ్యేయంగా ఎన్నికల మేనిఫెస్టోను రూపొందించినట్టు తెలిపారు. తాము అధికారంలోకి వస్తే అర్హులైన నిరుపేదలందరికీ ఇంటి పట్టాలను పంపిణీ చేస్తామని తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 2016లో వివిధ కారణాల చేత 13 లక్షల రేషన్ కార్డులను తొలగించారని తాము అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసి పారదర్శకంగా ప్రజా పంపిణీ వ్యవస్థను కొనసాగిస్తామన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా బిజెపి పని చేస్తుందని వరికి రూ.3100 మద్దతు ధరతో పాటు ఎరువుల సబ్సిడీని కొనసాగిస్తామన్నారు. ఫసల్ బీమా యోజన అమలు చేసి పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటామని తెలిపారు. పసుపు రైతులను ఆదుకోవడం కోసం పసుపు బోర్డు తో పాటు మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్ ను ఏర్పాటు చేస్తామన్నారు. మహిళకు రూ.2 లక్షలు అందజేస్తామన్నారు. పొదుపు సంఘాలకు ఒక శాతం వడ్డీతో రుణాలు అందజేస్తామని తెలిపారు. నిరుపేద మహిళలకు ఉచితంగా 4 గ్యాస్ సిలిండర్లను అందిస్తామన్నారు. ఇప్పటివరకు కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు అవకాశం ఇచ్చారని ఈసారి బలహీనవర్గాలకు చెందిన ఆడబిడ్డనైన తనను ఒక మారు ఎమ్మెల్యేగా గెలిపించి ఈ ప్రాంత ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించాలని బోగ శ్రావని కోరారు.సారంగపూర్ మండల్ తలుపుల గూడెం గ్రామం వెళ్లగా అక్కడ ఉన్న వారి పరిస్థితి చూసి చలించిపోయి ఉన్నపాలంగా అక్కడికి అక్కడే గ్రామన్ని దత్తత తీసుకున్నట్టు ప్రకటించడం జరిగినది.ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షులు ఎండబెట్ల వరుణ్ కుమార్,మండల కార్యదర్శి కల్లూరి రాజు, మహిళ మోర్చా అధ్యక్షురాలు జమున,మండల మహిళ మోర్చా ప్రధాన కార్యదర్శి జ్యోతి,మండల యువ మోర్చా అధ్యక్షులు దిటి వెంకటేష్, గ్రామ పంచాయతీ వార్డ్ మెంబెర్ దువాక నర్సయ్య ,బూత్ అధ్యక్షులు సుంకం వేణు, చెన్నవేని రాజేష్,గుగులోత్ అంజి ,బుర్ర రాజశేఖర్, బీసీ సంఘం అధ్యక్షులు బాస నాగేందర్,గంగపుత్ర సంఘము అధ్యక్షులు నర్సయ్య, ఎస్టీ మోర్చా అధ్యక్షులు మల్లేష్ మున్నూరు కాపు ఉపాధ్యక్షులు గడ్డం గంగారెడ్డి,ఆకుల పొచ్చన్న, గంగారెడ్డి,చిన్నయ్య, రాజు,శేఖర్,నర్సయ్య, వెంకటేష్, జుంబర్తి విజయ్, నవీన్కార్యకర్తలు,యువకులు నాయకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..



## అక్రమంగా మద్యాన్ని తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి, నవంబర్ 23:ఎన్నికల ప్రవర్తన నీయమ్మ వాళ్ళని అక్రమించి అక్రమంగా మద్యం తరలిస్తున్న ఒక వ్యక్తిని పట్టుకొని అతని వద్దనుండి దాదాపు 33 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకొని అతడిపై కేసు నమోదు చేయడం జరిగింది. ఎన్నికల కోడ్ అమలైనప్పటి నుండి ఇప్పటివరకు మేడిపల్లి పోలీస్ పోలీస్ స్టేషన్లోని పరిధిలో దాదాపు 300 లీటర్ల మద్యం ని వాటి విలువ సుమారుగా 1,50,000 ఉండొచ్చు వాటిని స్వాధీనం చేసుకొని పలువురి వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగింది. ఎవరైనా వ్యక్తులు ఎన్నికల ప్రవర్తన నియమాలు అధిక్రమించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోబడును అని మేడిపల్లి ఎస్సై శ్యామ్ రాజ్ తెలిపాడు.



## సిరికొండ గ్రామం లో గడప గడప కు ప్రచారం నిర్వహించిన బి ఆర్ యస్ కార్యకర్తలు

కథలాపూర్ వార్త మిర్రర్ ప్రతినిధి నవంబర్ 23జగిత్యాల జిల్లాకథలాపూర్ మండలం లోని సిరికొండ గ్రామంలో బి ఆర్ యస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యకర్తలు గడప గడప కు ప్రచారం నిర్వహించారు.వేములవాడ నియోజకవర్గ బి ఆర్ యస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మినర్సింహ రావు ను కారు గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారితో గెలిపించాలని ప్రజలను వేడుకుంటున్నారు.అలాగే ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలైన రైతు బంధు, రైతు భీమా, కల్యాణ లక్ష్మి, ఆసరా పెన్షండ్లు, భీడి వర్కర్స్ కు ఇచ్చే పెన్షన్ ల గురించి కార్యకర్తలు అర్థమయ్యేలా ప్రజలకు వివరించారు.అలాగే కెసిఆర్ నూతనగా ప్రవేశపెట్టే పథకాల వల్ల ప్రజలకు ఎటువంటి లబ్ది చేకూరుతుందో వారికీ వివరించారు. ఈ కార్యక్రమం లో పాక్స్ చైర్మన్ చుక్క దేవరాజం, వైస్ చైర్మన్ బత్తుల నరేష్, ఏ ఎంసీ. మాజీ వైస్ చైర్మన్ నాంపల్లి లింబాద్రి, ఏ ఎంసీ డైరెక్టర్ ఎండి. మాకద్దుమ్, ముదం రవి,వార్డ్ మెంబెర్ నర్సింగం, బ్యాగరి నర్సింలు, పాక్స్ డైరెక్టర్ మహేష్, పుప్పాల శంకర్ బాబు, గట్ల మహేష్,కంచి సాగర్, మర్రిపెల్లి వంశీ, బత్తుల భూమేష్, పురుషోత్తం, మధు, ఆదిల్ తదితరులు పాల్గొన్నారు.

# 10 హెచ్‌పీ మోటార్లు పెడితే.. ట్రాన్స్‌ఫార్మర్లు పటాకులు పేలినట్లు పేలుతాయి : సీఎం కేసీఆర్



వార్త మిర్రర్... రంగారెడ్డి జిల్లా ప్రతినిధి- బావుల వద్ద 10 హెచ్‌పీ మోటార్లు పెడితే. ట్రాన్స్‌ఫార్మర్లు పటాకులు పేలినట్లు పేలుతాయి.. ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్‌ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని సబితా ఇంద్రారెడ్డికి మద్దతుగా ప్రసంగించారు.రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటగా సంక్షేమం చూసుకున్నాం. అనంతరం రైతులు బాగుపడాలని చెప్పి, వ్యవసాయ స్థిరీకరణ కోసం ప్లాన్ చేసుకున్నాం. పాలమూరు ఎత్తిపోతల కూడా మీకు వస్తది. నీటి తిరువా రద్దు చేశాం. 24 గంటలు ఉత్తమమైన కరెంట్ ఇస్తున్నాం. రైతుబంధు పుట్టించిందే బీఆర్‌ఎస్ గవర్నమెంట్, కేసీఆర్. రైతు చనిపోతే 5 లక్షల బీమా ఇస్తున్నాం. పండించిన ధాన్యం అంతా మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నాం. బ్యాంకులకు డబ్బులు వస్తున్నాయి. దాంతో రైతుల ముఖాలు కళకళలాడుతున్నాయి. ఇందో పది పదిహేను ఏండ్లు ఇస్తే రైతులకు ఆ తర్వాత పెట్టుబడి ఇవ్వాల్సిన అవసరం లేదు. ఆ తర్వాత సొంత పెట్టుబడితో బ్రహ్మాండంగా వ్యవసాయం చేసుకుంటారు అని కేసీఆర్ పేర్కొన్నారు.10 హెచ్‌పీ మోటార్లు పెడితే.. ఇప్పుడున్న తీగలు సరిపోతాయా..?రేవంత్ రెడ్డి మూడు గంటల కరెంట్ ఇస్తాం అంటున్నడు. 10 హెచ్ పీ మోటార్లు పెట్టుకోవాలని అంటుండు. ఆయన తెలివి తక్కువ తనం ఏందంటే.. 10 హెచ్‌పీ మోటార్లు పెట్టాలి. 3 గంటల కరెంట్ ఇవ్వాలి. రాంగనే అందరూ వత్తాలి. ట్రాన్స్‌ఫార్మర్లు పటాకులు పేలినట్లు పేలుతాయి. సబ్ స్టేషన్‌లు కూడా పేలిపోతాయి. ఉంటాయా..? అంత లోడ్ తీసుకుంటాయా..? ఇప్పుడున్న తీగలు సరిపోతాయా..? రైతులకు ఉన్న తీగలు కూడా సరిపోతాయా..? ఇంత కొంపలగుత్త వ్యవహారం.. ఇంత నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారని కేసీఆర్ ధ్వజమెత్తారు.ఆలోచించే ఓటేస్తేనే భవిష్యత్‌కు మంచి బాటలు దీని కన్న డేజంర్ ఇంకోటి మాట్లాడుతున్నారు. ధరణి తీసి బంగాళాఖాతంలో పడేస్తరట. అది భూమతానా..? భూమేతనా..? రైతుల భూములు అన్యాక్రాంతం కావొద్దని, పకడ్బందీగా వ్యవహారం చేశాం. నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్, నిమిషాల్లోనే మ్యుటేషన్ అయిపోతుంది. ఆన్‌ది స్పాట్ పట్టా చేతికి వస్తుంది. ఇక ధరణి ద్వారా రైతుబంధు నేరుగా మీ ఖాతాలోకి వస్తుంది. మరి ధరణి బంద్ చేస్తే రైతుబంధు ఎలా వస్తది. పట్వారీ వ్యవస్థను తీసుకొస్తామని భట్టి విక్రమార్క అంటున్నారు. మళ్లీ పైరవీకారులను తీసుకొచ్చే పనిలో ఉన్నారు. ఇవాళ లంచం ఇవ్వకుండా, ఎలాంటి దరఖాస్తు పెట్టకుండా నేరుగా మీ వ్యవసాయానికి పెట్టుబడి వస్తుంది. ఆలోచించి నిర్ణయం చేయాలి. అప్పుడే మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంటది. ఆలోచించి ఓటు వేయకపోతే పదేండ్ల నుంచి కష్టపడ్డదంతా బూడిదలో పోసిన పన్నీరులా తయారువుతుంది. ఆలోచించే ఓటేస్తే భవిష్యత్‌కు మంచి బాటలు పడుతాయి. లేదంటే ఇబ్బందులు ఏర్పడుతాయి అని కేసీఆర్ పేర్కొన్నారు.



## లక్ష్మన్న వెంటే మేమంతా బిఆర్ఎస్ మైనార్టీ మండల అధ్యక్షులు మీర్జా ఫయాజ్ బేగ్

వార్త మిర్రర్ జడ్చర్ల నవంబర్ 23:గురువారం కాంగ్రెస్ పార్టీ జడ్చర్ల ఎమ్మెల్యే అభ్యర్థి జనంపల్లి అనిరుధ్ రెడ్డి జడ్చర్లలో ఏర్పాటుచేసిన మైనారిటీ ఆత్మీయ సమ్మేళనానికి రాజాపూర్ మండలం నుంచి మైనార్టీ సోదరులు ఎవరు కూడా వెళ్లలేదని బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ మండల అధ్యక్షులు మీర్జా ఫయాజ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చర్ల కోల లక్ష్మారెడ్డి వెంటే మేమంతా ఉంటామని ఆయనకు మద్దతుగా మైనార్టీలం అంత ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అభిమన్యు యువసేన సభ్యులు మీర్జా నజీం బేగ్, ముస్తఫా (లడ్డు), శాకేర్, తహేర్, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.



## పట్నంలో బీజేపీ పార్టీ కి అవకాశం ఇవ్వాలి

అబ్దుల్లాపూర్ మెట్, వార్త మిర్రర్: ఇబ్రహీంపట్నం నియోజవర్గంలో బిజెపి పార్టీకి ప్రజలు మద్దతు పలుకుతున్నారని బిజెపి పార్టీ అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం యాచారంలో నిర్వహించిన రోడ్ షో కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చీకోటి ప్రవీణ్ వచ్చేసి ప్రచారంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణలో బిజెపి అధికారంలోకి వస్తే ప్రజల కష్టాలు తీరుతాయని అన్నారు. బిజెపి పార్టీ దేశం కోసం, ధర్మం కోసం పాటుపడుతుందని తెలిపారు. కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీలు బిజెపి పార్టీ పై బురదజల్లే ప్రయత్నం చేస్తుందని అన్నారు. నియోజవర్గ ప్రజలు బిజెపి పార్టీకి పూర్తి మద్దతు తెలుపుతున్నారని పేర్కొన్నారు. నియోజవర్గంలో బిజెపి పార్టీకి ప్రజల అవకాశం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొప్పు భాష, క్రమశిక్షణ సంఘ సభ్యులు బొసుపల్లి ప్రతాప్, యాదగిరి రెడ్డి, అర్జున్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్య యాదవ్, ఎంపిపి కొప్పు సుకన్య భాషా, యాచారం మండల బిజెపి అధ్యక్షులు తాండ్ర రవీందర్, సర్పంచ్ ముదిరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఉప సర్పంచ్ లలిత జంగయ్య గౌడ్, మాజీ సర్పంచ్ రాయకంటి విజయ్ కుమార్, గోగికార్ రమేష్, బాలవర్ధన్ రెడ్డి, నాగిని యాదయ్య, వి కృష్ణ, శ్రీధర్ గౌడ్, అంబోజు జగదీష్, వన్నెవాడ రవీందర్ రెడ్డి, సాటు మహేష్, సాటు మల్లేష్, నీలం రమేష్, ముఖ్య నాయకులు, బూత్ అధ్యక్షులు, బిజెపి బిజెవైఎం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రాయికల్ మండలంలో గడపగడపకు ప్రచారం చేసిన ఎంపీపీ లావుడ్యా సంధ్యారాణి సురేందర్ నాయక్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 23రాయికల్ మండలంలోని రాజనగర్ గ్రామంలో, తండాలో, కుమ్మరి పెళ్లి గ్రామంలో మహిళలతో కార్నర్ మీటింగ్ లో పాల్గొని మహిళలకు బి.ఆర్.ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించి తెలంగాణ రాక ముందు తెలంగాణ ఎలా ఉండే ఇప్పుడు ఎలా ఉన్నది అని మహిళకు వివరించి కెసిఆర్ కి ఓటు వేసి మళ్లీ కేసిఆర్ ను ముఖ్యమంత్రి కావాలని కోరడం జరిగింది . .. ఇంటింటా ప్రచారం చేయడం జరిగింది.వీరి వెంట ఎంపీటీసీల ఫోరమ్ మండల అధ్యక్షులు సోమిరెడ్డి సురేందర్ రెడ్డి, రైతు బంధు సమితి జిల్లా మెంబర్ లాల్చవుల రాజన్న, ఉపసర్పంచ్ రాజేందర్, గ్రామ శాఖ పార్టీ అధ్యక్షుడు భరతపు రాజేష్,మాజీ సర్పంచ్లు సభావత్ సరోజ రాజన్న,గంగాధర్, ప్యాక్స్ డైరెక్టర్ తిరుపతి నాయక్, నాయకులు గణపతి నాయక్, రాజేందర్ నాయక్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు..



## మరణించిన వ్యక్తి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 23 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామానికి చెందిన గొలుసుల జగతయ్య కుమారుడు గొలుసుల తిరుపతి 19సం" ఇటీవల అనారోగ్యం బారిన పడటంతో మలక్ పేట్ లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రోజున మరణించడం జరిగింది,పులిగిల్ల బీఆర్ఎస్ గ్రామ శాఖ తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు, అదేవిధంగా గ్రామ సర్పంచ్ జక్కా వెంకట్ రెడ్డి తన వంతు సహాయంగా 5,000/వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు,ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బండారు ఎల్లయ్య,గ్రామ శాఖ అధ్యక్షులు మల్లేష్, ఉప సర్పంచ్ పైళ్ళరవీందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ లు,కొమ్మిడి లక్ష్మారెడ్డి,కొలన్ మహేందర్ రెడ్డి,కొలను రాంరెడ్డి,బండారు యాదయ్య,పైళ్ళ గణపతి రెడ్డి,బొబ్బల కృష్ణారెడ్డి గ్రామ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రాయికల్ పట్టణంలో ఘనంగా సత్యసాయి జయంతి వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 23రాయికల్ పట్టణంలో సత్యసాయి జయంతి వేడుకలను గురువారం సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. పట్టణంలో నగర సంకీర్తన కార్యక్రమం చేపట్టి పూజలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమం జరిపారు.. ఈ కార్యక్రమంలో సుభాష్ రాజ్.. గాజంగిఅశోక్.. సత్యనారాయణ జోగ గంగరాజ%శీ% పాల్గొన్నారు



## శ్రీ క్రిష్ణ ఫౌండేషన్ ఫౌండర్ శ్రీ సిరిపురం అజయ్ కి ఘనంగా సన్మానం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 23రాయికల్ పట్టణంలోని గోసంగి యువజన సంఘం ఆధ్వర్యంలో శ్రీ క్రిష్ణ ఫౌండేషన్ ఫౌండర్ శ్రీ సిరిపురం అజయ్ ని తాను చేసిన సేవలను గుర్తించి వారికి ఘనంగా సన్మానం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గోసంగి యువజన సంఘం సభ్యులు కేతం భుమేష్ కలమడుగు రమేష్ నేరెళ్ళ వినోద్ కుమార్ కుచనపెళ్ళి అశోక్ సందెల రాజం రాజేష్ సోరపక మహేష్ సాగర్ సంజీవ్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## సంక్షేమల ప్రభుత్వం కావాలో.! సంక్షోభాల ప్రభుత్వం కావాలో.! భువనగిరి ప్రజలు తేల్చుకోవాలి భువనగిరి బిఆర్ఎస్ నాయకులు ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిభువనగిరి నియోజకవర్గం ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేస్తున్న ప్రభుత్వం కావాలో.! రాష్ట్రాన్ని సంక్షోభంలో పడేసే ప్రభుత్వం కావాలో.! భువనగిరి నియోజకవర్గ ప్రజలు తెలుసుకోవాలని తెలిపారు ర్యాకల శ్రీనివాస్ భువనగిరి నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ఇంటింటికి సంక్షేమ పథకాలను అందించిన ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని పైళ్ళ శేఖర్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మన పైన ఉందని తెలిపారు ర్యాకల శ్రీనివాస్ నేటి ఎన్నికల్లో కెసిఆర్" పైళ్ళ శేఖర్ రెడ్డి " హైట్రిక్" విజయం సాధిస్తే ప్రతి పేద కుటుంబానికి" కేసీఆర్ బంధు" లభిస్తుందని.! 400కే పేద కుటుంబానికి వంట గ్యాస్ లభిస్తుందని "ఆసరా పెన్షన్లు 5వేలకు చేరుతాయని ప్రతి పేద కుటుంబానికి సన్న బియ్యం లభిస్తుందని తెలిపారు ర్యాకల శ్రీనివాస్ ఎన్నో సంక్షేమ పథకాలను మనకు అందాలంటే ప్రతి ఒక్కరూ "కారు గుర్తుకు" ఓటు వేయాలని తెలిపారు పైళ్ళ శేఖర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తే యాదాద్రి భువనగిరి జిల్లా మంత్రిగా అవకాశాలు ఉన్నాయని తెలిపారు మన నాయకుడు మంత్రిగా అవకాశం వస్తే మన నియోజకవర్గంలో మరింతగా అభివృద్ధి జరుగుతుందని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని తెలిపారు భువనగిరి బిఆర్ఎస్ నాయకులు ర్యాకల శ్రీనివాస్



## బీజేపీ 28వ వార్డ్ లో గడపగడప ప్రచారం

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి నవంబర్ 23.కోరుట్ల పట్టణంలోని 28వ వార్డులో అరవింద్ అన్న గెలుపు లక్ష్యంగా తులసి కృష్ణ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారంలో భాగంగాబిజెపి మేనిఫెస్టోలో ప్రకటించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ, పువ్వు గుర్తుపై ఓటు వేయాలని, బిజెపి నాయకులు, తులసి కృష్ణ, రామగిరి సత్తయ్య, శోభ, గట్ల శ్రీనివాస్, శిరీష, నవీన్, పెద్ది సుజాత, సంగ నీరాజ, ఆకుల వనజ, కొక్కెర మల్లు, మరియు ప్రజలు పాల్గొన్నారు



## వివాహానికి పుస్తె మట్టెలు అందజేత

వార్త సిద్దిపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 23సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల పరిధిలో దేవక్కపల్లి గ్రామానికి చెందిన సోరపాక కనకవ్వ - చంద్రయ్య కూతురు రమాదేవి వివాహానికి కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో వరుకోలు గ్రామ పంచాయతీ పాల కేంద్రం కరీంనగర్ డైరీ చైర్మన్ చేల్మెడ రాజేశ్వరరావు ఆదేశానుసారం వరుకోలు గ్రామ డైరీ చైర్మన్ సంధి శ్రీనివాస్ రెడ్డి నూతన వధువు కు పుస్తె మట్టెలు అందజేశారు.ఈ సందర్భంగా సోరపాక కనకవ్వ చంద్రయ్య కరీంనగర్ డెయిరీ చైర్మన్ చెల్మెడ రాజేశ్వరరావు , వరుకోలు పాల కేంద్రం చైర్మన్ సంధి శ్రీనివాస్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో రావుల సంపత్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.




## మహేశ్వరం అభివృద్ధిలో విద్యకు పెద్దపీట వేశాం

### సబిత ఇంద్రారెడ్డికి భూదేవికి ఉన్నంత ఓపిక

### మహేశ్వరం ప్రజా ఆశీర్వాద సభ సక్సెస్

### 24 గంటలు ఉత్తమమైన కరెంట్ ఇస్తున్నాం

### రైతుబంధు పుట్టించిందే బీఆర్ఎస్ గవర్నమెంట్ , కేసీఆర్. రైతు చనిపోతే 5 లక్షల బీమా ఇస్తున్నాం

### పండించిన ధాన్యం అంతా మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నాం

వార్త మిర్రర్... రంగారెడ్డి జిల్లా ప్రతినిధి-భూదేవంత ఓపిక,అలుపెరగని అభివృద్ధి ప్రదాత, దర్పం లేకుండా సాధారణ ప్రజలతో సబితా ఇంద్రారెడ్డి మమేకం అవుతారంటూ ప్రశంసల జల్లులు కురిపించిన ముఖ్యమంత్రి కేసీఆర్ మహేశ్వరం ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతూ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఇంత పెద్ద ఎత్తున తరలివచ్చారు అంటేనే సబితా ఇంద్రారెడ్డి విజయం ఖాయం ఐపోయిందంటూ వాఖ్యలు.చేశారు మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యేగా సబితా ఇంద్రారెడ్డి లాంటి వ్యక్తి దొరకటం ఈ ప్రాంత ప్రజల అదృష్టం అని తన నియోజకవర్గములోని బడ0గ్ పేట్,మీర్ పేట్ లాంటి ప్రాంతాల్లో వర్షం వస్తే,వరదలు వస్తే వారి మధ్యలో నీళ్లలో తిరిగి శాశ్వత పరిష్కారం కోసం ఆ ప్రాంతం ఫోటోలు,వీడియోలతో వస్తే సబితమ్మ పుణ్యామా వేయి కోట్లతో నాళాల అభివృద్ధికి నిధులు కేటాయించినట్లు,నేడు వరద సమస్య దూరం అయిందన్నారు.దాంతో పాటు చెరువుల సుందరికరించి అందరికి అందుబాటులో తేవడం ఎంతో గొప్ప విషయం అన్నారు.విద్యా మంత్రిగా విద్యాలయాలను నియోజకవర్గములో పెద్ద ఎత్తున ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పట్టుబట్టి మహేశ్వరం నియోజకవర్గానికి మెడికల్ కళాశాల మంజూరు చేయించుకున్నారని,అందులో 500 పడకల ఆస్పత్రి కూడా ఉంటుందని కందుకూరులో ఏర్పాటు కానున్న ఈ కళాశాలతో ఒక హబ్ గా మారనుందన్నారు. ఎయిర్పోర్ట్ వరకు విస్తరిస్తున్న మెట్రోను సైతం తుక్కుగూడ మీదుగా కందుకూరు వరకు 6600 కోట్లతో విస్తరించాలని సబితా ఇంద్రారెడ్డి కోరిక మేరకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిపారు.3 వేల కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్న సబితా ఇంద్రారెడ్డి ని మళ్ళీ గెలిపించి అభివృద్ధి కొనసాగించుకోవాలనిముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపునిచ్చారు. సబితమ్మ హయాంలో ఈ ప్రాంతంలో 52 కొత్త కంపెనీలు వచ్చాయని,పెద్ద ఎత్తున యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లభించాయని,ఫ్యాక్స్ కాన్ సంస్థ ఏర్పాటుతో ఒక లక్ష ఉద్యోగాలు వస్తాయన్నారు.నియోజకవర్గములో ప్రతి సమస్యపై ఇంత పట్టింపుతో పనిచేసే వ్యక్తిగా సబితా ఇంద్రారెడ్డి నిలిచిపోతారని అన్నారు. మహేశ్వరం నియోజకవర్గము లాంటి ఔటర్ రింగ్ రోడ్డు లోపలి పట్టణ ప్రాంతాల్లో 670 కోట్లతో తాగునీటి సమస్య పరిష్కారానికి నిధులు విడుదల చేశామన్నారు.నాడు తెలంగాణ వచ్చినపుడు ఆకలి చావులు,చేనేత చావులు,కరెంట్ లేక,నీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ఒక ప్రత్యేక ప్రణాళికతో అభివృద్ధి చేసాం. పెన్షన్ రెండు వందలు ఏ మూలన సరిపోవని నాడు 2 వేలకు పెంచాం...రాష్ట్ర సంపద పెరిగి ధనిక రాష్టంగా మారుతుండటంతో రానున్న కాలంలో 5 వేలకు పెంచబోతున్నాం.పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ తో మహేశ్వరం నియోకవర్గము సస్యశ్యామలం కానుంది. కాంగ్రెస్ వాళ్లు రైతు బంధు దుబారా అంటున్నారు....మళ్ళీ మేము అధికారంలోకి వచ్చిన తర్వాత 16 వేలు చేయబోతున్నాం 24 కరెంట్ వృధా అని కాంగ్రెస్ నాయకులు అంటున్నారని,3 గంటలు చాలని పేర్కొంటున్నారు,10 హెచ్ పి మోటార్లు పెడితే ట్రాన్ఫార్మర్స్, సబ్ స్టేషన్లు పేలిపోతాయని,కనీస అవగాహన లేకుండా మాట్లాడటం విడ్డురంగా ఉందన్నారు. నిమిషాల్లో రిజిస్ట్రేషన్ లు జరిగి,తప్పొప్పులకు తావులేని ధరణిని బంగాళా ఖాతంలో వేస్తామని చెప్పే కాంగ్రెస్ ను ఏమి చేయాలో ప్రజలు ఆలోచించాలి.విఆర్ఓ,విఆర్ఏ లను తెచ్చి,మళ్ళీ పైరవికారుల రాజ్యం తెస్తామని చెప్పే వాళ్లకు ఓటుతో బుద్ధి చెప్పండి.ఓటు వజ్రాయుధం.....రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరు బిఆర్ఎస్ కు అండగా నిలబడాలి.మహేశ్వరం నియోజకవర్గములో ప్రతిపక్ష పార్టీలకు ఓట్లు అడిగే హక్కులేదు...అనుక్షణం నియోజకవర్గములోనే ఉంటూన్న సబితా ఇంద్రారెడ్డి కే పట్టం కట్టాలి.ఈ నెల 30 న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి సబితా ఇంద్రారెడ్డి ని గెలిపించండి..మంచి మనిషికి అండగా ఉండండి... ఎన్నికలప్పుడు మాత్రమే వచ్చి కల్లబొల్లి మాటలు చెప్పేవారిని నమ్మొద్దు.తెలంగాణ తెచ్చింది కేసీఆర్,24 గంటల కరెంట్ ఇచ్చింది కేసీఆర్,రాష్టాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తుంది కేసీఆర్ అని పేర్కొన్నారు..



## ఆత్మకూరు మండల కేంద్రంలో జన జాతర మధ్య బీర్ల ఐలయ్య ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎంపీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 23 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలోని ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో బుధవారం రోజు రాత్రి జన జాతర మధ్య కొనసాగిన ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య ఎన్నికల ప్రచారం. ఈ కార్యక్రమానికి మాజీమంత్రి మోత్కుపల్లి నర్సింహులు,భువనగిరి మాజీ ఎంపీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెసు పార్టీయేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు గౌడ్, ఎంపిపి తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, జడ్పీటీసీ కోడిత్యాల నరెందర్ గుప్తా, పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ జన్నాయికోడే నగేష్,తిమ్మాపురం సర్పంచ్ కోమిరెల్లి రాంరెడ్డి, ఆత్మకూరు(ఎం) పట్టణ అధ్యక్షుడు పోతగాని మల్లేష్ గౌడ్, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు తుమ్మల నర్సిరెడ్డి, కందడి అనంత రెడ్డి,కట్టెకోల హన్మంత్ గౌడ్, దనుంజయ్,బత్తిని ఉప్పలయ్య గౌడ్,ఎండీ యూసుఫ్, ఎగ్గిరి యాదగిరి,లింగయ్య, తుమ్మల సుదర్శన్ రెడ్డి,కోస్న కిష్టయ్య, కోస్న మల్లేషం, కోమిరెల్లి వెంకట్ రెడ్డి,జన్నాయికోడే యుగేందర్, పాశం అనంత రెడ్డి, తండ శ్రీశైలం గౌడ్, యాస అంజమ్మ,ఆండమ్మ, పద్మమ్మ, తదితరులు భారీ జనసముహం మధ్య జన జాతర కార్యక్రమం నిర్వహించారు.




## గ్రామాల్లోని నర్సరీలను పరిశీలించిన ఇంచార్జి ఎంపీడీఓ

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 23 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలో గల గ్రామాల్లోని నర్సరీలను గురువారం రోజు ఇంచార్జి ఎంపీడీఓ ఎండీ నిరంజన్ వలీ పరిశీలించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ ఏఫ్ఏలకు పలు సూచనలు చేశారు. వీరితోపాటు మొర్రిపిరాల, సింగారం గ్రామ పంచాయతీ కార్యదర్శులు అంబోజు శేఖర్, పెండెం నవీన్ నేత, ఏఫ్ఏలు కొంతం గోపిరెడ్డి, పంజాల నాగమణి, గ్రామ పంచాయతీ సిబ్బంది, వాచర్లు ఉన్నారు.



## కెసిఆర్ ను ఇంటికి సాగనంపడానికి ప్రజలు నిర్ణయించుకున్నారు "జోరు వాన సైతం లెక్క చేయకుండా కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలుపు కోసం ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్"

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ 23వ వార్డులో గురువారం రోజు ఇందిరానగర్ లో భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలుపు కొరకు జోరు వానలో స్థానిక కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ అధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈసందర్భంగా కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ మాట్లాడుతూ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గత తొమ్మిది సంవత్సరాల నుండి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ తాను అధికారంలో లేకపోయినా సరే తన సొంత డబ్బులతో పేద ప్రజలకు కష్టం వచ్చిందంటే నేనున్నానంటూ భరోసా కల్పించిన వ్యక్తి అనిల్ కుమార్ రెడ్డి. పేద ప్రజలు ఎవరైనా ప్రమాదంలో గాయపడ్డ ఎంతోమందికి సహాయం చేయడం జరిగింది. అలాగే చదువుకునే పేద విద్యార్థులకు అండగా ఉండడం జరిగింది. కరోనా సమయంలో ఎంతోమందికి నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తూ మరియు కరోనా సోకిన వ్యక్తులకు ఆక్సిజన్ సిలిండర్ లు డ్రై ఫుడ్స్ హాస్పటల్ లో ఉన్నవాళ్లు కూడా ఆర్థికంగా తోడున్న మహోన్న వ్యక్తి కుంభం అనిల్ కుమార్ రెడ్డి. ఇలాంటి నాయకుని ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిపించుకున్నామంటే పేద ప్రజలకు నిత్యము అందుబాటులో ఉండి ప్రభుత్వపరంగా తన సొంతంగా అందరికీ తోడుగా ఉంటాడు అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు కూడా చేపడతాడని అన్నారు. కుంభం అనిల్ కుమార్ రెడ్డి చెయ్యి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరడం జరిగింది. ఈకార్యక్రమంలో గాయపాక స్వామి, కారకాల పోచయ్య, బర్రె యాదగిరి, భూషపాక యాదగిరి, తోట మహేందర్, కరకాల రమేష్, నువ్వుల రాజు, పోకల నాగరాజు, గోపే బాబు, బర్రె నరేందర్, రాము, మోహన్, మహేష్, సాయి, మల్లేష్, ప్రభాకర్ ,ఈశ్వర్ ,ఓంకార్ ,కిరణ్, తరుణ్ ,బండారు శివ, తోట వేణు, మనోజ్ కుమార్, మల్లయ్య, సుధాకర్ ,జమ్ములు, భూపాల్ తదితరులు పాల్గొనడం జరిగింది.



## వివాహ, గృహప్రవేశం కార్యక్రమాల్లో పాల్గొన్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 23 : యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం గురువారం రోజు ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ తుర్కపల్లి మండలంలోని తిర్మలాపూర్ గ్రామస్థుల వివాహం , మాదాపూర్ మరియు జలాల్పూర్ గ్రామాల్లో గృహప్రవేశం కార్యక్రమాలలో పాల్గొన్నారు. వీరివెంటా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా తెలంగాణలోనే ప్రధాని మోడీ మకాం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 23 : తెలంగాణలో ఎన్నికల పోలింగ్ తేదీ సమీపిస్తోంది. ఎన్నికల ప్రచారం ఇంకో 5 రోజుల్లో ముగియనున్నది. దీంతో అన్ని ప్రధాన పార్టీలు తమ ప్రచారాన్ని వేగవంతం చేశారు. పొలిటికల్ హీట్ పీక్స్‌కు చేరుకుంది. ఈ క్రమంలో బీజేపీ మరింత దూకుదు పెంచింది. ప్రధాని మోడీతో సహా పలువురు బీజేపీ జాతీయ నేతలను(%దీజీా%) ప్రచార పర్వంలో దించాలని భావిస్తోంది. తాజాగా ప్రధాని మోడీ తెలంగాణ పర్యటన షెడ్యూల్ ఖరారైంది. ప్రధాని మోడీ .. ఏకంగా మూడు రోజుల పాటు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొనున్నారు. షెడ్యూల్ ప్రకారం.. ప్రధాని మోడీ 25, 26, 27 తేదీల్లో ప్రచారంలో పాల్గొనున్నారు. తొలి రోజు అంటే..ఈ నెల 25 వ తేదీన సీఎం కేసీఆర్ పోటీ చేస్తున్న కామారెడ్డిలో ప్రధాని మోడీ ఎన్నికల ప్రచారం ప్రారంభించనున్నారు. మొదటి రోజు షెడ్యూల్ (నవంబర్ 25) తెలంగాణ ఎన్నికల ప్రచారానికి రానున్న ప్రధాని మోడీ ఈ నెల 25న మధ్యాహ్నం 1:25 గంటల పాంత్రంలో దుండిగల్ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి కామారెడ్డిలో బీజేపీ ఏర్పాటు చేసిన భారీ బహిరంగంలో మధ్యాహ్నం 2:15 నుంచి 2:55 వరకు పాల్గొని అందులో ప్రసంగించనున్నారు. ఆ సమావేశం అనంతరం రంగారెడ్డి జిల్లాకు బయలుదెరనున్నారు. సాయంత్రం 4:05 గంటలకు చేరుకుంటారు. అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సాయంత్రం 4:15 గంటల నుంచి 4:55 గంటల వరకు పాల్గొంటారు. ఈ సభ అనంతరం అక్కడి నుంచి బయల్దేరి 7:35 గంటలకు బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అనంతరం రాజ్ భవన్‌కు చేరుకుంటారు. ఆ రోజు రాత్రి అక్కడే బస చేయనున్నారు. రెండవ రోజు షెడ్యూల్ (నవంబర్ 26) ఇక రెండవ రోజు పర్యటనలో భాగంగా..తొలుత ఉదయం 11:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు కన్హయ్య శాంతివనంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రధాని మోడీ పాల్గొనున్నారు. ఈ కార్యక్రమం అనంతరం అక్కడి నుంచి నేరుగా దుబ్బాక నియోజకవర్గానికి మధ్యాహ్నం 2 గంటల వరకు చేరుకోనున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో పాల్గొంటారు. ఈ సభలో దాదాపు అర గంట ప్రసంగించనున్నారు. ఈ సభ అనంతరం నిర్మల్‌లో నిర్వహించనున్న బహిరంగ సభకు ప్రధాని మోడీ హాజరుకానున్నారు. ఈ సభలో మధ్యాహ్నం 3:45 గంటల నుంచి సాయంత్రం 4:25 గంటల వరకు పాల్గొనున్నారు. అక్కడి నుంచి దుండిగల్ విమానాశ్రయానికి చేరుకుని.. సాయంత్రం 5:45 గంటల ప్రాంతంలో తిరుపతికి బయలుదేరనున్నారు. ఆ రోజు రాత్రి అక్కడే బస చేయనున్నారు. మూడవ రోజు షెడ్యూల్ (నవంబర్ 27) మూడవ రోజు .. (27న) ఉదయం 11:30 గంటలకు తిరుపతి నుంచి బయలుదేరి హకీంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి బయలు దేరి మధ్యాహ్నం 12:40 గంటల ప్రాంతంలో మహబూబాబాద్ చేరుకుంటారు. అక్కడ నిర్వహించే బహిరంగ సభలో మధ్యాహ్నం 12:45 గంటల నుంచి 1:25 గంటల వరకు పాల్గొంటారు. ఈ సభ అనంతరం కరీంనగర్ వెళ్లనున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మధ్యాహ్నం 2:45 గంటల నుంచి 3:25 గంటల వరకు పాల్గొనున్నారు. ఆ సభ అనంతరం అక్కడి నుంచి బయలుదేరి సాయంత్రం 4:40 గంటల ప్రాంతంలో హైదరాబాద్ కు చేరుకొనున్నారు. బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రారంభమయ్యే రోడ్ షో లో సాయంత్రం 5 గంటల నుంచి 6 గంటల వరకు పాల్గొంటారు.ఈ రోడ్ షో అనంతరం నేరుగా పలువురు కీలక నేతలతో భేటీ కానున్నారు. అనంతరం సాయంత్రం 6:25 గంటల ప్రాంతంలో ఢిల్లీకి తిరిగి బయలు దేరనున్నారు.



## కాంగ్రెస్ పార్టీ విజయ భేరీ సభను విజయవంతం చేయండి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 23 : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలో శుక్రవారం రోజు సాయంత్రం 4గంటలకు జరగబోయే కాంగ్రెస్ పార్టీ విజయభేరి సభను విజయవంతం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య ఆలేరు నియోజకవర్గ ప్రజలందరికి పిలుపునిచ్చారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి,మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు హాజరు కానున్నట్లు తెలిపారు. కావున ఈ విజయభేరి సభను విజయవంతం చేయాలని కోరారు.



## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బి ఎల్ ఆర్ కు గ్రామ గ్రామాన లభిస్తున్న ప్రజా ఆదరణ

లి మిర్యాలగూడలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం మిర్యాలగూడ ,నవంబర్ :- 23 ( వార్త మిర్రర్) యుయుయుయు మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి కి మిర్యాలగూడ నియోజకవర్గంలోని గ్రామాలలో అపూర్వ స్పందన వస్తుంది. గ్రామాలలో జనం అపూర్వ ఆదరణ లభిస్తుంది. బత్తుల లక్ష్మారెడ్డి చేసిన సేవా కార్యక్రమాల లబ్ధి పొందిన వారు, కరోనా సమయములో ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు చేయని సహాయాన్ని బి ఎల్ ఆర్ చేశారని అందుకుగాను ప్రతిఫలంగా ఈ ఎన్నికలలో నిస్వార్థపరుడైన నాయకునికి మా మద్దతు ఉంటుందని జనం అనుకుంటున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మిర్యాలగూడ మండలంలోని గడగుండ తండ, అన్నారం, విటి పాలెం, దుర్గా నగర్, జంకు తండ, శ్రీనివాస్ నగర్, పాత సామేగాని తండ, తుంగపాడ్, రామన్న, భువనగిరి, లావుడి తండ, జాగారం తండ, తులసి తండ, దుబ్బ తండ , మూడు గుడిసెల తండ, చిల్లాపురం, కోక్యా తండ, గోపసముద్రం తండ, రాఘవ పురం, వాటర్ ట్యాంక్ తండ, కురియ తండ , కుంటకింద తండ, ఐలాపురం, మైసమ్మ కుంట తండ, గూడూరు, గూడూరు తండ, కృష్ణాపురం, అజ్మీరా తండాలలోని ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కి ప్రజలు ఆదరాభిమానాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలతో , పాటు బి ఎల్ ఆర్ బ్రదర్స్ ఫౌండేషన్ ఏర్పాటు చేసి ఆడబిడ్డల పెళ్లి లకు, శ్రీ శ్రీనివాస కల్యాణ శుభమస్తు పెళ్లి కనుకతో , ఒక బంగారు తాళిబొట్టు, పట్టు వస్త్రాలు మా ఇంటి నుంచే పంపిస్తామన్నారు, అలాగే మండల కేంద్రంలో ప్రతీ ఆరు నెలలకు ఒకసారి ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఉచితంగా మందులను ఇస్తామని అన్నారు. .ఈ కార్యక్రమంలో పాల్గొన్న డీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సైలాబ్ నాయక్, సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## కోరుట్ల పట్టణంలో బిజెపి శ్రేణులు ఇంటింటి ప్రచారం

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి నవంబర్ 23ఈరోజు కోరుట్ల పట్టణ ఇన్చార్జి ముల్క ఆంజనేయులు 3 వార్డ్139 బూత్ అధ్యక్షుడు తోట దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో గడపగడపకు తిరుగుతూ బిజెపి పార్టీ కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని వివరిస్తూ కోరుట్ల ధర్మపురి అరవింద్ ఎమ్మెల్యే అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది బిజెపి అభ్యర్థి ధర్మపురి అరవింద్ కమలం గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు



## ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 23 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో గురువారం రోజు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న గొంగిడి మహేందర్ రెడ్డి.వీధివీధి తీరుగుతూ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గొంగిడి సునీత కారు గుర్తుకు ఓటు వేసి గెల్పిచాలని కోరారు. మండలాన్ని, నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో పయనింపచేయాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, మాజీ జడ్పీటీసీ రాష్ట్ర నాయకులు ప్రతికంతం పూర్ణచందర్ రాజు, కల్లూరి రామచంద్రారెడ్డి, సూదగాని హరిశంకర్ గౌడ్,కోప్పుల రెడ్డి, కోరే బిక్షపతి, తదితర బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## ఛలో యాదగిరిగుట్ట విజయభేరీ సభలి "అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి"



ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 23 : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలో నేడు ( తేదీ: 24-11-2023 శుక్రవారం రోజున) సాయంత్రం 03:00 గంటలకు కాంగ్రెస్, టీడీపీ, సీపీఐ పార్టీలు బలపరిచిన ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల అయిలయ్య గెలుపు కొరకు ముఖ్య అతిధిగా టిపీసీసీ అధ్యక్షులు అనుముల రేవంత్ రెడ్డి యాదగిరిగుట్ట విజయభేరీ సభకు విచ్చేస్తున్నారు. కావునా ఆత్మకూరు(ఎం) పట్టణ కాంగ్రెస్ పార్టీ, టీడీపీ, సీపీఐ కుటుంబ సభ్యులు పాల్గొని విజయభేరీ సభను విజయవంతం చేయాలని కోరుకుంటున్నామని ఆత్మకూరు(ఎం)పట్టణ కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు పోతగాని మల్లేషం గౌడ్ పత్రికలకు తెలియజేసారు.



## యాచారం మండలంలో కమలదళం ముమ్మర ప్రచారం ఇబ్రహీంపట్నంలో బిజెపి జెండా ఎగిరేస్తాం రాసిపెట్టుకోండి చీకోటి ప్రవీణ్

వార్త మిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి నవంబర్ 23ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బిజెపి ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం రాత్రి యాచారంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా చీకోటి ప్రవీణ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా చీకోటి ప్రవీణ్ మాట్లాడుతూ బీఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీలపై విరుచుకుపడ్డారు. బీఆర్ ఎస్, కాంగ్రెస్ ఎం.ఐ.ఎం పార్టీ కనుసన్నల్లోనే ఉన్నాయన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చాక ఈ చీకటి రాజకీయాల్ని అంతం చేస్తామన్నారు. మంచిరెడ్డి కిషన్ రెడ్డి కబ్జాల లిస్టు చిత్రగుప్తుడు కూడా రాయలేడని, ఎంత దోచుకున్నాడో లెక్కే లేదన్నారు. ప్రజలు ఏదైనా సమస్యను పరిష్కరించమని స్థానిక ఎమ్మెల్యే దగ్గరకి వెళ్తే నయన భయాన బెదిరించి వాళ్ళ భూముల్ని లాక్కుంటున్నారని అన్నారు. అతను మంచిరెడ్డి కాదని సంచిరెడ్డి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మన దేశాన్ని ధర్మాన్ని నాశనం చేయడానికే పనిచేస్తోందని అన్నారు. మల్ రెడ్డి ఒక్కోసారి ఒక్కో గుర్తు ఒక్కో పార్టీతో వస్తున్నాడని, అతనికి అధికార దాహం తీరలేదని అన్నారు. ఈసారి ఈ దొంగల్ని ప్రజలే తరిమికొడతారని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఎస్సి మోర్చా అధ్యక్షులు కొప్పు బాషా మాట్లాడుతూ గ్రామ స్థాయిలో బిజెపి పార్టీ బలంగా రూపుదిద్దుకుందని, ఎమ్మార్పీస్ వ్యవస్థాపకులు, అణగారిన వర్గాల పోరాటయోధుడు మందకృష్ణ పిలుపుతో బిజెపి పార్టీ క్షేత్రస్థాయిలో దూసుకుపోతోందని, నరేంద్ర మోడీ మీటింగ్ లతో బీఆర్ ఎస్, కాంగ్రెస్ లకు కంటి మీద కునుకు లేకుండా పోయిందన్నారు. ఈసారి ఇబ్రహీంపట్నం లో బిజెపి జెండా ఎగురవేస్తామని, నోముల దయానంద్ గౌడ్ ని గెలిపించుకుంటామని తెలిపారు. బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ కోసం బిజెపి ఎన్నికల మేనిఫెస్టోలో రూపొందించింది అన్నారు. ఆసక్తిగల రైతులకు ఉచితంగా దేశీ ఆవులునాలుగు ఉచిత గ్యాస్ సిలిండరుఎన్ఆర్ఐ(నాన్ రెసిడెంట్ ఇండియన్) మంత్రిత్వ శాఖ ఏర్పాటు, మహిళలకు 10 లక్షల ఉద్యోగాలుఆర్థికంగా బలహీన వర్గాలు వార్షిక ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడానికితెలంగాణ ధరణి పథకం స్థానంలో ల్యాండ్ రికార్డ్ పోర్టల్ మీ భూమి, కేంద్ర ప్రభుత్వ పథకాలను అమలు చేసేందుకు ప్రత్యేక నోడల్ మంత్రిత్వ శాఖరాజ్యాంగ విరుద్ధమైన మత ఆధారిత రిజర్వేషన్లను రద్దు చేయడం, కొత్త రేషన్ కార్డులు,కేంద్రం ఇచ్చే ఎరువుల సబ్సిడీతో పాటు రూ.2,500 ఇన్‌పుట్ సహాయంవరి సాగుకు రూ. 3,100 కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) అందించడంతో పాటు, విత్తనాలు మరియు ఎరువులు కొనుగోలు చేయడానికి చిన్న మరియు సన్నకారు రైతులకు ఇన్‌పుట్ సహాయంగా రూ.2,500 అందించడం, యూపీఎస్సీ మాదిరిగానే టీఎస్పీఎస్సీ(తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్) పరీక్షలు ప్రతి ఆరు నెలలకు నిర్వహిణ,ప్రైవేట్ పాఠశాలల ఫీజులను పరిశీలన,ఉజ్వల లబ్ధిదారులకు ఏటా ఉచితంగా గ్యాస్ సిలిండర్లు,ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఆసుపత్రుల్లో అర్హులైన కుటుంబాలకు రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం. తదితర సంక్షేమ పథకాలు అందుబాటులోకి వస్తాయని దయానంద గౌడ్ అన్నారు.తనకు ఓటు వేస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధికి మోడల్ గా తీర్చిదిద్దుతామని అన్నారుఈ కార్యక్రమంలో బోసుపల్లి ప్రతాప్, ఎన్ యాదగిరి రెడ్డి, అర్జున్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్య యాదవ్, ఎంపిపి కొప్పు సుకన్య భాషా, యాచారం మండల బిజెపి అధ్యక్షులు తాండ్ర రవీందర్, సర్పంచ్ ముదిరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఉపసర్పంచ్ లలిత జంగయ్య గౌడ్, మాజీ సర్పంచ్ రాయకంటి విజయ్ కుమార్, గోగికార్ రమేష్, బాలవర్ధన్ రెడ్డి, నాగిని యాదయ్య, వి కృష్ణ, శ్రీధర్ గౌడ్, అంబోజు జగదీష్, వన్నెవాడ రవీందర్ రెడ్డి, సాటు మహేష్, సాటు మల్లేష్, నీలం రమేష్, ముఖ్య నాయకులు, బూత్ అధ్యక్షులు, బిజెపి బిజెవైఎం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ హటావో - తెలంగాణ బచావో అనే నినాదంతో యువతలి

### "వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే: బీర్ల ఐలయ్య"

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 23 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలంలో గురువారం రోజు ఏఐవైఎఫ్ కరపత్రం ఆవిష్కరించిన సిపిఐ పార్టీ బలపరిచిన ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలోని తొమ్మిది సంవత్సరాల నుండి కేసీఆర్ ప్రభుత్వం ప్రజలకు అనేకమైన హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీలు కూడా అమలు చేయలేక కేసీఆర్ పూర్తిగా విఫలమయ్యారని ఇంకా మాయ మాటలు చెబుతూ మరోసారి ప్రజల్ని మోసం చేయాలని చూస్తున్నారు. ఇకనైనా యువత, ప్రజలు మేల్కోవాలని అన్నారు. అదేవిధంగా ఆలేరు ప్రాంతాన్ని ఇప్పుడున్న శాసన సభ్యురాలు ఏమాత్రం అభివృద్ధి చేయలేదని గంధమల్ల, బస్వాపురం,బునాదిగాని కాలువ ద్వారా సాగు త్రాగునీరు ఇక్కడున్న రైతాంగానికి,ప్రజలకు అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ శాసనసభ్యులు మోత్కుపల్లి నరసింహులు,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మమ్మద్ నహీం, నాయకులు పాశీకంటి లక్ష్మీ నరసయ్య,మారుపాక వెంకటేష్, గుర్రం రాజమణి, బుషిపాక నరసింహ,ఎండీ షబ్బీర్, తదితరులు పాల్గొన్నారు.



## ఆశీర్వదించి అసెంబ్లీకి పంపండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

లిమాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి మిర్యాలగూడ, నవంబర్ 23:- (వార్త మిర్రర్ )ుుుుుప్రజల కోసం పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నా...45 ఏళ్లుగా రాజకీయంలో ఉంటూ ప్రజలకు సేవలు అందిస్తున్నా... నన్ను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలని సిపిఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి కోరారు. గురువారం దామరచర్ల మండలంలోని రామోజీ తండా, ధనియాల తండా, సాత్ తండా, జైతి రాం తండా, గొట్టే తండా బొల్లిగుట్ట తండా, వాచ్య తండా, నరసాపురం, వాడపల్లి, టీవీగూడెం, ఇర్కిగూడం గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నాయకుడిగా నిత్యం ప్రజల కోసం పనిచేస్తున్నానని పేదల సంక్షేమమే లక్ష్యంగా ఉన్నానని చెప్పారు. నిరంతరం ప్రజలకు అందుబాటు ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేస్తున్నానని తరుణ్ గెలిపించి అసెంబ్లీకి పంపితే నియోజవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ప్రతి గ్రామంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానన్నారు. ఫారెస్ట్ భూముల పట్టాలు ఇప్పించేందుకు కృషి చేస్తానని చెప్పారు. పార్ట్ బి కింద అటవీ భూములను సర్వే చేయించి పేద రైతులకు ఇప్పించేందుకు ప్రభుత్వపై ఒత్తిడి తీసుకొస్తానన్నారు. జాలు కాలువలను మరమ్మతులు చేయించి పంట పొలాలకు నీరందే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు. లిఫ్టుల ఏర్పాటు కోసం భవిష్యత్తులో బలమైన పోరాటాలు చేసి మంజూరయ్యేలా కృషి చేస్తానన్నారు. పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు చేస్తానన్నారు. ఎన్నికల్లో డబ్బుతో ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేందుకు బిఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు కుట్రలు చేస్తున్నారన్నారు. ఇప్పుడు డబ్బులు ఖర్చు పెట్టి గెలిచాక పదింతలు సంపాదించుకునే, ప్రజాధనాన్ని దోచుకునే వారిని గెలిపిస్తే అసెంబ్లీలో చివరి బెంచ్ లో కూర్చుంటారని అదే తనను గెలిపిస్తే ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ పై ఒత్తిడి తీసుకువచ్చే అవకాశం ఉంటుందన్నారు. ప్రజల కోసం పనిచేసే తనకు ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించాలని కోరారు. ప్రచారంలో తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ రామ్నాయక్, బీఎస్పి రాష్ట్ర నాయకులు రమేష్, క్రాంతి కుమార్, సిపిఎం మండల కార్యదర్శి వినోద్ నాయక్, పాపా నాయక్, కోటిరెడ్డి, ఎర్రనాయక్, దయానంద్, శ్రీను కాంతారావు పాల్గొన్నారు.



## కెసిఆర్ ప్రభుత్వం పద్మశాలిలకు అండగా ఉంది.! ప్రభుత్వానికి నేతన్నలు అండగా ఉండాలి

### ఐటిపాముల విజయ్ కుమార్ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధితెలంగాణలో జరుగుతున్న ఎన్నికల్లో పద్మశాలీలు బిఆర్ఎస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ప్రకటించాలి.! చేనేత కార్మికులకు అండగా ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని ఎల్బీనగర్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సతీమణి కమలసుధీర్ రెడ్డి తో చర్చల్లో పాల్గొన్నారు పాముల విజయ్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎల్బీనగర్ ఎమ్మెల్యేగా చేనేత కార్మికులకు సహాయ సహకారాలు అందిస్తూ ఎన్నో సంక్షేమ పథకాలను అందజేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ఎల్బీనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి పద్మశాలీలు సంపూర్ణ మద్దతు తెలుపుతారని తెలిపారు బిఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి పద్మశాలీలు పనిచేస్తారని కమల సుధీర్ రెడ్డితో తెలిపారు ఐటిపాముల విజయ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక కార్యదర్శి

## వివాహ వేడుకలకు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించిన జడ్పీ చైర్మన్ ఎల్మినేటీ సందీప్ రెడ్డి



ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 23 : యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎల్మినేటీ సందీప్ రెడ్డి గురువారం రోజు నాగోల్ లోని శుభం కన్వెన్షన్ లో భువనగిరి పట్టణంలోని వివేరా హోటల్స్ చైర్మన్ సద్ది వెంకట్ రెడ్డి మనవరాలి వివాహనికి హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. అనంతరం నాగోల్ ఇషా కన్వెన్షన్ లో పోచంపల్లి మండలం పెద్దగూడెం వాస్తవ్యులు పారుపల్లి కృష్ణ రెడ్డి కూతురు వివాహనికి హాజరై నూతన వధువరులను ఆశీర్వదించిన జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎల్మినేటీ సందీప్ రెడ్డి.వీరి వెంటా బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తెలంగాణలో అంధకారమే

### రామావత్ రవీంద్ర కుమార్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించండి

### దేవరకొండ రోడ్ షో లో కేటీఆర్



దేవరకొండ నవంబర్ 23 వార్త మిర్రర్ :ఢిల్లీ పార్టీ వాళ్లు దేశ ముదుర్లు, వారితో జాగ్రత్త అని దేవరకొండ ప్రజల్ని హెచ్చరించారు మంత్రి కేటీఆర్. ఎన్నికల టైమ్ రాగానే వాళ్లు ఎక్కడలేని ప్రేమ చూపిస్తూ ప్రజల దగ్గరకు వస్తారని, మీద పడిపోతారని, కౌగిలించుకుంటారని, అన్నా, అక్కా, బావా, చెల్లీ.. అంటూ వరసలు కలిపి మరీ మాయ మాటలు చెబుతారని, ఎన్నికల తర్వాత పత్తా లేకుండా పోతారని... వారిని కలవాలంటే మనమే ఢిల్లీ వెళ్లాల్సి ఉంటుందని చెప్పారు. తెలంగాణపై కేసీఆర్ కి ఉన్న ప్రేమ ఢిల్లీ పార్టీ వాళ్లకి ఎందుకు ఉంటుందన్నారు కేటీఆర్. దేవరకొండలో రోడ్ షో లో పాల్గొన్న ఆయన రవీంద్ర కుమార్ ని మరోసారి గెలిపించుకోవాలన్నారు.దేవరకొండ మున్సిపాల్టీలో రూ.100 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు కేటీఆర్. వందల కోట్లతో సాగు నీటి ప్రాజెక్టులు నిర్మిస్తున్నామన్నారు. కాంగ్రెస్ కు 11సార్లు ఛాన్స్ లు ఇస్తే ఎం చేశారని ప్రశ్నించారు. కేసీఆర్ ను ఎలాగైనా కట్టడి చేయాలని ఢిల్లీ పెద్దలు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. మూడోసారి గెలిచి, ఢిల్లీలో కూడా కేసీఆర్ గులాబీ జెండా ఎగరేస్తారని ఢిల్లీ పెద్దలకు భయం పట్టుకుందన్నారు. సింహం సింగిల్ గానే వస్తుందని, కేసీఆర్ సింహం లాంటి వారని చెప్పారు కేటీఆర్.రైతు బంధు ఇచ్చింది కేసీఆర్ అని, రైతు బీమా ఇచ్చింది కూడా ఆయనేనని, దళితబంధు, బీసీ బంధు.. ఇలా అన్ని పథకాలు ఇచ్చింది కేసీఆర్ ఒక్కరేనని గుర్తు చేశారు మంత్రి కేటీఆర్. మూడోసారి అధికారంలోకి వచ్చాక ఆడబిడ్డలకు సౌభాగ్య లక్ష్మి పథకం కింద మూడు వేల రూపాయల పెన్షన్ ఇస్తామన్నారు. వృద్ధులకు ఇచ్చే పెన్షన్ రూ.5 వేలకు పెంచుతామన్నారు. గ్యాస్ సిలిండర్ ను రూ.400కే ఇస్తామన్నారు. రేషన్ కార్డ్ ఉన్నవాళ్లకు సన్నబియ్యం ఇస్తామని, అసైన్డ్ భూములకు మొత్తం హక్కులు ఇస్తామని భరోసా ఇచ్చారు కేటీఆర్.30వ తేదీన జరగబోయే ఎన్నికల్లో నాలుగో నెంబర్ పై కారు గుర్తు మీద ఓట్లు వేసి రవీంద్ర కుమార్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలను కోరారు.డిసెంబర్ 3 తర్వాత అత్తలకు పెన్షన్ ఇచ్చినట్లే కోడళ్లకు కూడా సౌభాగ్య లక్ష్మి ద్వారా నెలకు రూ.3 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా రూ.4 వేలు ఉన్న పెన్షన్ రూ.5 వేలు పెంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఎన్నికల ఇంచార్జ్ గుత్తా అమిత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, జెడ్పీటీసీలు అరుణ సురేష్ గౌడ్, మాధవరం సునీత జనార్ధన్ రావు, మాధవరం దేవేందర్ రావు, నాయకులు హనుమంతు వెంకటేష్ గౌడ్, నేనావత్ కిషన్ నాయక్, కేతావత్ బిల్యా నాయక్, వాడిత్య రమేష్ నాయక్, పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం-బీర్ల ఐలయ్య

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 23 : యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలో ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య ఎన్నికల ప్రచారం కొనసాగుతుంది. మండలంలోని నాగాయపల్లి, పెద్ద తండా ధర్మారం రామోజీ నాయక్ తండా గొల్లగూడెం పల్లెపాడు, మూత్రం తండా దయ్యం బండ తండా మంచిరోని మామిళ్లు కోనాపురం తిరుమలపురం మాదాపురం గ్రామాల్లో కొనసాగింది. ఈ ప్రచారం లో బీర్ల ఐలయ్యకు గిరిజన తాండ ప్రజలు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున్న ఘన స్వాగతం పలికారు. ఈ సారి తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ కాంగ్రెస్ పార్టీ చెయ్యి గుర్తుకు ఓటు వేసి బీర్ల ఐలయ్య ను గెలిపిస్తామని ప్రజలు ధీమా వ్యక్తం చేసారని బీర్ల ఐలయ్య అన్నారు. ఈ ప్రచారంలో భాగంగా ఆలేరు మండలం శ్రీనివాసపురం గ్రామం నుండి గుండ్ల గూడెం గ్రామం నుండి బొమ్మలరామారం మండలం గోవింద్ తండా నుండి ఆలేరు మండలం బహాదుర్ పేట, నుండి తుర్కపల్లి మండలం పల్లెపాడు తో పాటు ఇతర గ్రామాల నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.



## కథలాపూర్ మండల కేంద్రంలో మాజీ జెడ్పి చైర్పర్సన్ తుల ఉమా ను ఘనంగా సన్మానించిన బి ఆర్ యస్ నాయకులు

కథలాపూర్ వార్త మిర్రర్ ప్రతినిధి నవంబర్ 23జగిత్యాల జిల్లాకథలాపూర్ మండల కేంద్రంలో గురువారం రోజున ఎన్నికల ప్రచారంలో భాగంగా మొదటిసారిగా కథలాపూర్ వచ్చిన మాజీ జెడ్పి చైర్పర్సన్ తుల ఉమా ను ఘనంగా సన్మానించారు.అనంతరం గడప గడప కు ప్రచారంలో కార్యకర్తలతో కలిసి తుల ఉమా పాల్గొన్నారు. అలాగే వేములవాడ నియోజకవర్గం బి ఆర్ యస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహా రావు ను కారు గుర్తుపైన ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ మార్కెటింగ్ చైర్మన్ వర్దినేని నాగేశ్వరావు, మాజీ ఎంపీటీసీ. మామిడిపెల్లి రవి, మాజీ సర్పంచ్ కల్లెడ శంకర్, ముస్కురి కిరణ్, రిక్కల సంజీవ్ రెడ్డి, నల్ల గంగాధర్, రాయికంటి శేఖర్,ఏ ఎంసీ డైరెక్టర్ సబ్బానీ గంగు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మరింత అభివృద్ధి

### పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ

### ఎమ్మెల్యే అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి

వార్తమిర్రర్ యాచారం, ఇబ్రహీంపట్నం ప్రతినిధి నవంబర్ 23శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం యాచారం మండలంలో గున్గల్ , గడ్డ మల్లయ్య గూడెం , గ్రామంలో నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి గురువారం జోరుగా ప్రచారం నిర్వహించారు. ఆయాగ్రామాల లోని మహిళలు మంగళహారతో ఘన స్వాగతం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇందిరమ్మ ఇల్లుకట్టించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం కట్టించిన పేదవారి ఇండ్లు నేడు మురికి కూపంలా తయారైందనీ విమర్శించారు. మేము అధికారంలోకి రాగానే గ్రామాలను అద్దంలా తయారు చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే పేదవారికి అండగా నిలుస్తుందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం దోచుకోవడం తప్ప అభివృద్ధి ఎక్కడ ఏం చేయలేదని అన్నారు. సోనియాగాంధీ ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలతో తెలంగాణ అధికారం లోకి వస్తుందన్నారు. కాంగ్రెస్ వస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందని, అధికారంలోకి రాగనే మహిళలకు ప్రతీ నెల రూ 2500,కేవలం రూ 500 లకే వంట గ్యాస్ సిలిండర్,ఆర్టీసీ బస్సులో మహిళలు ఉచిత ప్రయాణం,ప్రతీ ఏటా రైతులకు, కౌలు రైతులకు ఎకరానికి ఏడాదికి రూ15,000, రూ12,000 వ్యవసాయ కూలీలకు వరి పంటకు క్వింటాల్ కు రూ 500 బోనస్., ప్రతి కుటుంబానికి ప్రతీ నెల 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు, ఉద్యమకారులకు 250 చ.గ ఇంటి స్థలం,విద్యార్థులకు రూ 5 లక్షల విద్యా భరోసా కార్డు అందిస్తుందని తెలిపారు. ఇబ్రహీంపట్నం గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురుతుంది తన విజయం ఖాయమని అన్నారు. ఓటర్లందరూ హస్తం గుర్తుకు ఓటేసి తన గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమ%శీ% లో యాచారం మండలం వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి , వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీ, మహిళలు, వృద్దులు, ప్రతినిధులు తదితరులు,పాల్గొన్నారు.



## ఈసీఐఎల్ రోడ్ షోలో కేటీఆర్ వరాల జల్లులు

### ఈసీఐఎల్ వరకు మెట్రో రైల్

### కాప్రా,చర్లపల్లి చెరువుల సుందరీకరణ

కాప్రా,వార్త మిర్రర్,నవంబర్23:రాష్ట్ర ప్రజల సంక్షేమమే బిఆర్ఎస్ లక్ష్యమని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం సాయంత్రం ఈసీఐఎల్ క్రాస్ రోడ్ లో రోడ్ షో నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ ఈసీఐఎల్ క్రాస్ రోడ్ కు మెట్రో రైల్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు.రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం కేటీఆర్ వరాల జల్లులు కురిపించారు.తాము అధికారంలోకి రాగానే తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి 5 లక్షల రూపాయల వరకు కెసిఆర్ బీమా పథకం,అన్నపూర్ణ పథకం కింద సన్న బియ్యం,రేషన్ కార్డుల పంపిణీ,2 వేల రూపాయల నుంచి 5 వేల రూపాయల వరకు పెన్షన్ పెంపు,గ్యాస్ సిలిండర్ పై 800 రూపాయల సబ్సిడీని తామే భరిస్తామని భరోసా ఇచ్చారు.కాప్రా,చర్లపల్లి చెరువుల సుందరీకరణకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. వర్షం పడుతున్న ప్రజల ఆదరణ చూస్తుంటే మా అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గెలిచిపోయినట్లే కనిపిస్తుందని సంతోషం వ్యక్తం చేశారు.పదవి లేకున్నా బండారి లక్ష్మారెడ్డి ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారని అలాంటి వ్యక్తిని గెలిపించుకుంటే ప్రజలకు ఎంతో సేవ చేస్తారని కేటీఆర్ కొనియాడారు.ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో బండారి లక్ష్మారెడ్డి ని గెలిపించాలని ఆయన కోరారు.రోడ్డు షోకు తరలివచ్చిన కాప్రా,ఏఎస్ రావు నగర్,చర్లపల్లి డివిజన్ ప్రజలకు అభినందనలు తెలిపారు.సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి ఏర్పాటు చేసిన లేజర్ షో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.కేటీఆర్ రోడ్ షో సందర్భంగా చేసిన ఏర్పాట్లపై కేటీఆర్ ముగ్ధుడయ్యారు.సినిమా ఫంక్షన్ సెట్టింగ్ లా కనిపించిందని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి, ఎన్నికల ఇంచార్జ్ రావుల శ్రీధర్ రెడ్డి,ఎంబీసీ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్,కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి,బొంతు శ్రీదేవి యాదవ్,పన్నాల దేవేందర్ రెడ్డి,ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు,సింగిరెడ్డి ధన్పాల్ రెడ్డి,పావని,గొల్లూరి అంజయ్య, స్థానిక నాయకులు కాసం మైపాల్ రెడ్డి,ఎం.కె. బద్రుద్దీన్,జంపాల రెడ్డి,నేమూరి మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు

మెట్ పల్లి వార్త మిర్రర్ నవంబర్ 23:తెలంగాణ రాష్ట్ర బహుజన్ సమాజ్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ ప్రవీణ్ కుమార్ జన్మదిన సందర్భంగా మెట్ పల్లి పట్టణం లో బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి పుప్పాల లింబాద్రి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం మైనారిటీలు, విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, అమర్, నవీన్, సూరజ్ భువన్ నరేష్,విజయ్, ప్రశాంత్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు



## జరిగిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటేయండి

### ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి నవంబర్ 23 అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గురువారం నాడు ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో ఖానాపురం , 12 వ వార్డులో గురువారం రోడ్ షో నిర్వహించిన ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న అభివృ ద్ధి, సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నా యని ఆయన స్పష్టంచేశారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే కారుగుర్తుకు ఓటువేసి తనను మరోమారు ఆశీర్వదించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులను చేపట్టామని అందులో భాగంగా నాలుగు మండలాలు, నాలుగు మున్సిపాలిటీలో ప్రజల కు మౌళిక సదుపాయాలైన సీసీరోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, మిషన్ భగీరథతో తాగు నీరు లాంటి వివిధ అభివృద్ధి పనులను చేపట్టినట్లు జరిగిన అభివృద్ధి కండ్లమందే కనబడుతుందని ఆయన వివరించారు.రాష్ట్రంలో అమలౌతున్న సంక్షేమ పథకాలు ప్రతిగడపకు చేరాయని ఆయన గుర్తుచేశారు. అనంతరం ఆటో యూనియన్ సభ్యులు, నాయి బ్రాహ్మణసేవాసంఘం సభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డిని శాలువాలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షుడు అల్వాల్ వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మడుపు వేణుగోపాల్, వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, కౌన్సిలర్ లు మంద సుధాకర్, భర్తాకి జగన్, చిన్న, రవీందర్, తదితర వార్డుల కౌన్సిలర్లు యువ నాయకులు జెర్కోని రాజు , ఆకుల సురేష్ , బి ఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## గ్రామ యువనాయకుడి పై సర్పంచ్ దాడి

అడ్డగూడూర్ నవంబర్ 23( వార్త మిర్రర్ న్యూస్)చౌళ్ళ రామారం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలతో మమేకం అయ్యి ప్రచారం చేస్తున్న సామాజిక ఉద్యమకారుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కమ్మంపాటి కుమార్ మీద అదే గ్రామానికి చెందిన సర్పంచ్ నిమ్మనగోటి జోజి మరియు తన కుటుంబ సభ్యులతో భౌతిక దాడి చేయించడం జరిగింది. ఈ దాడిలో కుమార్ ఎడమ చేతికి భుజం, మరియు తలకు బలమైన గాయాలు అయ్యాయి..అక్కడే ఉన్న గ్రామస్థులు చికిత్స నిమిత్తం కుమార్ ను హుటాహుటిన సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లగా పరిస్థితి ఇబ్బందిగా ఉండటంతో మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ తీసుకెళ్లడం జరిగింది. ప్రజలతో కలిసి రాజకీయంగా కుమార్ ఎదగడం జీర్ణించుకోలేకనే గ్రామ సర్పంచ్ ఈ విధమైన భౌతిక దాడికి పాల్పడినట్టు ప్రజలు భావిస్తున్నారు.. పార్టీలకు అతీతంగా అందరూ ఈ దాడిని తీవ్రంగా ఖండించారు.



## దేవరకొండ ఖిల్లా పై కాషాయం జండా ఎగరబోతుంది

### చందంపేట నవంబర్ 23 వార్త మిర్రర్

దేవరకొండ నియోజకవర్గంలో చందంపేట మండలం పోలేపల్లి గ్రామంలో జనసేన పార్టీ బిజెపి పార్టీకి మద్దతు భాగంగా బిజెపి పార్టీ బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి కేతావత్ లాలూ నాయక్ పర్యటించడం జరిగింది అందులో భాగంగా గడపగడపకు సందర్శించడంతో ప్రజలు బ్రహ్మరథం పట్టి పూల వర్షంతో స్వాగత పలికారు దేవరకొండ నియోజకవర్గంలో కిల్లపై ఎగరబోయేది కాషాయం జెండా ఎమ్మెల్యే గా చూడాలని దేవరకొండ నియోజకవర్గ ప్రజల లక్ష్యమని తను చేస్తున్న సేవలను మచ్చలేని నాయకుడు న్యాదిసగా పోరాటం చేసే ఉద్యమకారుడు అలాంటి నాయకుడిని వదిలి పెట్టుకోమని ప్రజలు తండోబా తండాలో వచ్చి కేతావత్ లాలూ నాయక్ కి ఆశీర్వదించడం జరిగింది

## కాంగ్రెస్ పార్టి ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలన్న గెలుపు కోసం కాంగ్రెస్ పార్టి ఆరు గ్యారంటీ కార్డుల ఎన్నికల ప్రచారం ఇంటి ఇంటి కార్యక్రమం

ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామాంలో కాంగ్రెసు పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య గెలుపు కోసం కాంగ్రెసు పార్టీ ఆరు గ్యారంటీ కార్డుల ఎన్నికల ప్రచారం ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు గొడ్డటి ఎల్లయ్య,సీనియర్ నాయకులు తుమ్మల సుదర్శన్ రెడ్డి, కోస్న కిష్టయ్య, నోముల లక్ష్మినర్సింహ రెడ్డి, తోల్పునూరి అంజయ్య గౌడ్, కోస్న అంజయ్య, బొంత మల్లయ్య, బట్టు యాదయ్య, వేముల సైదులు, యూత్ నాయకులు కోస్న మల్లేషం, తుమ్మల బాస్కర్ రెడ్డి, నోముల అంజిరెడ్డి, కోమిరెల్లి వెంకట్ రెడ్డి, తుమ్మల నరెందర్ రెడ్డి, తుమ్మల గోపాల్ రెడ్డి,నోముల , కోమిరెల్లి గణేష్ రెడ్డి, కోమిరెల్లి నరెందర్ రెడ్డి,తదితరులు పాల్గొనీ ప్రచారం నిర్వహించారు.

## భువనగిరిలో అన్ని వర్గాల మద్దతు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కె

### కుంభం కు నియోజకవర్గ ప్రజల్లో భారీ ఆదరణ



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిభువనగిరి నియోజకవర్గంలో కుంభం అనిల్ కుమార్ రెడ్డి భారీ ఆదరణ లభిస్తుంది.! అనిల్ కుమార్ రెడ్డి గెలుపే లక్ష్యంగా.! కాంగ్రెస్ క్యాడర్ భారీ ప్రచారం.! నిర్వహిస్తున్నారు 6 గ్యారంటీలతో ప్రజల వద్దకు వెళితే కాంగ్రెస్ కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు భువనగిరి నియోజకవర్గ ప్రజలు.! కాంగ్రెస్ వైపే మద్దతు చెబుతున్నారు.! మార్పు రావాలనేది ప్రజల్లో బలంగా ఉందని కాంగ్రెస్ రాష్ట్రంలో ఇటు భువనగిరిలో అధికారంలోకి వస్తేనే రాష్ట్రం బాగుపడుతుందని తెలిపారు కాంగ్రెస్ శ్రేణులు 6 గ్యారెంటీలకు ప్రజలు ఆకర్షితులై ప్రతి గ్రామంలో మండల కేంద్రాలలో నియోజకవర్గంలో ఎక్కడ చూసినా.! కాంగ్రెస్ లో చేరుతున్నారని తెలిపారు రాష్ట్రంలో మార్పు జరుగుతుందని భువనగిరి నియోజకవర్గ రాజకీయ విశ్లేషకులు తెలుపుతున్నారు




## మీర్పేట్ నుండి ప్రజా ఆశీర్వాద సభ"కు కదిలింది సబితమ్మ దండు

వార్త మిర్రర్... రంగారెడ్డి జిల్లా ప్రతినిధి- మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఏర్పాటుచేసిన "ప్రజా ఆశీర్వాద సభ"కు బి.ఆర్.యస్ పార్టీ బలపరిచిన మన ప్రియతమ నాయకురాలు,మనందరి ఆడపడుచు మహేశ్వరం నియోజకవర్గ అభ్యర్థి తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ సబితా ఇంద్రా రెడ్డి గెలుపునకై ముఖ్యఅతిథిగా పాల్గొన్న మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో గెలుపు కోసం మన మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి మరియు డి.సి.యం.యస్ చైర్మెన్ కృష్ణ రెడ్డి ల ఆధ్వర్యంలో భారీ అభిమాన బలగంతో జిల్లెలగూడ నుండి బయలుదేరినారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఎన్ రవీందర్ రెడ్డి ఎస్ లావణ్య బీరప్ప బి రాజేందర్ రెడ్డి బి బాలమణి గౌరీ శంకర్ అందాలు అంజయ్య. సురేఖ లక్ష్మణ్.ఎం సురేఖ రమేష్. పి . ప్రభాకర్ రెడ్డి. గోపి యాదవ్. రమేష్ రెడ్డి. వి నర్సింహా రెడ్డి. అర్జున్. జంగయ్య. సుదర్శన్ రెడ్డి ఇంద్రసేన రెడ్డి. రవీందర్ రెడ్డి. ఎస్ . బాలరాజ్. గ్యానేశ్వర్ చారి. దయానంద్. ఎల్ . లక్ష్మణ్.కృష్ణ.లత శేఖర్ మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్,మీర్‌పేట్ మునిసిపల్ కార్పొరేషన్ బి ఆర్ ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,పార్టీ అనుబంధ సంస్థ నాయకులు పాల్గొన్నారు.




## దేవరకొండలో ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనం

### రవీంద్ర కుమార్ కు పూర్తిస్థాయి మద్దతు తెలిపిన ఆర్యవైశ్యులు

దేవరకొండ నవంబర్ 23 వార్త మిర్రర్ :ఆర్యవైశ్యులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం ఎల్లవేళలా తోడు ఉంటుందని దేవరకొండ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం నాడు దేవరకొండ పట్టణంలో ఏర్పాటు చేసిన ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా మిషన్ భగీరథ కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గుప్తా, దేవరకొండ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రవీంద్ర కుమార్, దేవరకొండ నియోజకవర్గం ఎన్నికల ఇంచార్జ్ గుప్తా అమిత్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని బిఆర్ఎస్ నాయకులు నీల రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేవరకొండ నియోజకవర్గం మండలాల నుండి ఆర్యవైశ్య అధ్యక్షులు ఉపాధ్యక్షులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవీంద్ర కుమార్ మాట్లాడుతూ వ్యాపార రంగంలో ఆర్యవైశ్యులు ఎంతగానో అభివృద్ధి చెందారని వారు రాజకీయలలో కూడా కీలకపాత్ర పోషిస్తున్నారని ఆయన అన్నారు. దేవరకొండ నియోజకవర్గం లో ఆర్యవైశ్యులు రవీంద్ర కుమార్ కు పూర్తిస్థాయిన మద్దతు తెలియజేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మండల పార్టీ అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హనుమంతు వెంకటేష్ గౌడ్, నేనావత్ కిషోర్ నాయక్, ఎచ్చా శ్రీకాంత్ నీల సంజీవ ఆర్యవైశ్య సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు..



## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి

## బాలునాయకుని గెలిపించాలని సిపిఐ ప్రచారం

### దేవరకొండ నవంబర్ 23 వార్త మిర్రర్

దేవరకొండ నియోజకవర్గం సిపిఐ పార్టీ బలపర్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నేనవత్ బాలునాయక్ విజయాన్ని కాంక్షిస్తూ దేవరకొండ మండలం పడమటి పల్లి గ్రామంలో సిపిఐ, కాంగ్రెస్ పార్టీ సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి,ఏఐఎస్ఎఫ్ వలమల్ల జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు, శాఖ కార్యదర్శి పల్లా రంగారెడ్డి, సర్పంచ్ లు కిన్నెర యాదయ్య,వంకూడవత్ రాజ్ కుమార్,కాంగ్రెస్ నాయకులు ముత్తని రవీందర్ రెడ్డి, దాసరి వెంకటయ్య, దాసరి అంబయ్య,సిపిఐ, కాంగ్రెస్ నాయకులు కాటం గోవర్ధన్ ,గంగిడి రాంరెడ్డి, ఉడుత జంగయ్య, దాసరి ఆంజనేయులు,ముడి రాజు,బొడ్డుపల్లి అర్జున్, పల్లె కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు..



## సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ పార్టీకి శ్రీరామరక్ష

### బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 23అభివృద్ధి సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ పార్టీ శ్రీరామరక్ష అని ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్ అన్నారు గురువారం మండల పరిధిలోని పులి తండా సీతారాం నగర్ తండా కోనాపూర్ గేట్ తండా రాముంతల చిన్నతాండ పెద్ద తండా. ఆకుతోటపల్లి. శెట్టిపల్లి.గౌరారం తాతల గ్రామంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి తో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని అభివృద్ధి సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్నాయన్నారు.60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో జరగని అభివృద్ధి సీఎం కేసీఆర్ హయంలో కేవలం పది సంవత్సరాల కాలంలో జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు చూసి వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు సైతం తమ రాష్ట్రంలో అమలు చేయాలని అనుకుంటున్నరూ . కాంగ్రెస్ పార్టీ పిసిసి ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు కేవలము 3 గంటల కరెంట్ చాలు అని అనడం ఆయన వివేకానికి నిదర్శనం అన్నారు .మూడు గంటల కరెంటుతో కనీసం ఒక ఎకరం కూడా పారదన్నారు. రైతులు 3 హెచ్పి మోటర్ కు బదులు 10 హెచ్పి మోటర్ వాడాలని చెప్పడం సమంజసం కాదన్నాడు. రైతులు 10 హెచ్పి మోటారు వాడాలంటే దాదాపు లక్ష రూపాయల ఖర్చు అవుతుందాని అంత ఖర్చు భరించడం రైతులకు ఇబ్బంది అవుతుందని ఆయన పేర్కొన్నారు. మూడు గంటల కరెంటుతో 10 హెచ్పీ మోటార్ తో అందరూ ఒకేసారి మోటర్ వేయడం వలన మోటార్ కాలిపోయే ప్రమాదం ఉందన్నారు . దీనిపై కనీసం అవగాహన లేని రేవంత్ రెడ్డి నోటికొచ్చినట్టు మాట్లాడటం కరెక్ట్ కాదన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఖమ్మం జిల్లా మధిర ఎమ్మెల్యే అభ్యర్థి భట్టి విక్రమార్క మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణిని బంగాళాఖాతంలో పడేసి పాత పద్ధతిలో కొనసాగిస్తామని చెప్పడం ఎంత వరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. ధరణి తీసివేస్తే మళ్లీ దళారుల రాజ్యం వస్తుందని ఆయన మండిపడ్డారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు పడొద్దు అనే ఉద్దేశంతోనే సీఎం కేసీఆర్ ధరణి అనే పోర్టల్ పెట్టారన్నారు దీన్ని కాంగ్రెస్ వారు తీసివేస్తా అనడం పద్ధతి కాదన్నారు. కల్వకుర్తి నియోజకవర్గం అభ్యర్థి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ నియోజకవర్గానికి కొన్ని కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశారన్నారు అలాంటి నాయకున్ని మరో మారు గెలిపియ్యాలన్నారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్ వైస్ ఎంపీపీ అనంత రెడ్డి .రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నిట్ట నారాయణ. మండల అధ్యక్షుడు అర్జున్ రావు పట్టణాధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్ . సయ్యద్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు



## బీఆర్ఎస్ పాలనలో ప్రజలంతా మోసపోయారు

### కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బాలు నాయక్

కొండమల్లేపల్లి నవంబర్ 23 వార్త మిర్రర్ రాష్ట్రంలో జరగబోయే ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలో ఆయా గ్రామాలలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం జోరుఅందుకుంది. సిపిఐ, టీజెఎస్ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలునాయక్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో ప్రజలంతా మోసపోయారని డబుల్ బెడ్ రూమ్ ఇల్లు శూన్యమని కేవలం నాయకుల కోసమే బిఆర్ఎస్ పార్టీ అన్నారు గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కట్టించిన ఇందిరమ్మ ఇండ్లు ఉన్నాయని రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరే వరకు ప్రతి కార్యకర్త కంకణ బద్దులై ఉండి ప్రజలకు కాంగ్రెస్ మేనిఫెస్టో పై అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు ఇందిరమ్మ రాజ్యం రావాలని పేదలకు ఆరు గ్యారెంటీ స్కీములు తెచ్చుకోవాలని మాట్లాడారు ఈ కార్యక్రమంలో దేవరకొండ మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ పల్లా నరసింహారెడ్డి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి సహకార సంఘ చైర్మన్ వేణుధర్ రెడ్డి సిరాజ్ ఖాన్ నేనావత్ సుభాష్ చంద్రబోస్ గోపాల్ నాయక్ మైనంపాటి అశ్విన్ రెడ్డి శంకర్ నాయక్ గడ్డం శ్రీరాములు పంది శ్రీనివాసులు పని రాజ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఇంటికి కేసీఆర్ ఐదు లక్షల బీమా

### అభివృద్ధిని చూసి ఓటు వేయండి

### నాగార్జునసాగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్

త్రిపురారం నవంబర్ 23 వార్త మిర్రర్ :నాగార్జునసాగర్ నియోజకవర్గంలో శుభకార్యమైన శుభకార్యమైన వచ్చిన నాయకుడు ఎవరైనా ఉన్నారా, కానీ నేను వచ్చాను. మీ ఇంట్లో ఒకడిగా మీ కొడుకుగా మీ బాధల్లో భరోసాగా ఉన్నాను. బిఆర్ఎస్ అభ్యర్థి నోముల భగత్ కుమార్ అన్నారు.నాగార్జునసాగర్ ప్రజలు మీ ప్రేమకు నేను భానిసను వేలాదిగా తలలివచ్చిన మీ అభిమానం చూస్తుంటే నోముల భగత్ కి బారీ మెజారిటీ వస్తుంది. త్రిపురారం మండలం,దుబ్బ తండా,మాటూరు,చౌల తండ, గ్రామంలో రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్ కుమార్,ఈసందర్భంగా మాట్లాడుతూ ఐదు ఏండ్లుగా మా నాన్న నోముల నర్సింహాయ్య దురదృష్టవశాత్తు చనిపోయాక నేను చేసిన అభివృద్ధి మీ కండ్ల ముందు ఉంది.నేడు తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమ ప్రభుత్వం.కోతల్లేని కరెంటు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ ఎస్ ప్రభుత్వం.కళ్యాణలక్ష్మీ కింద లక్ష పదహారు వేల రూపాయలు ఇస్తున్న ఎకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం.మిషన్ భగీరథ ద్వారా నల్లా నీళ్లు ఇస్తున్న ఎకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం.రైతుబీమా కింద రైతన్న చనిపోతే ఐదు లక్షలు ఇస్తున్న ఎకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం.కానీ కాంగ్రెస్ అమలుకానీ హామీలు ఇస్తుంది కాంగ్రెసోళ్ల మాటలు నమ్మితే ఆగమవుతాం.మళ్లీ మేము అధికారంలోకి వస్తే ప్రతి ఇంటికి కేసీఆర్ బీమా కింద ఐదు లక్షల బీమా.నాలుగు వందలకే గ్యాస్ సిలిండర్ ఇస్తాం.ప్రతి మహిళకు మూడు వేల భృతినిస్తాం.రైతుబంధు కింద పదహారు వేలు ఇస్తాం.గురుకులాల్లో సన్నబియ్యంతో రుచికర భోజనం పెడుతున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్.ప్రతి ఊరిలో పల్లె ప్రకృతివనాలు వైకుంఠధామాలు కట్టారు.ఈ సారి జరిగే ఎన్నికలు నియోజకవర్గ భవిష్యత్తుని నిర్ణయించే ఎన్నికలు.దళిత బంధు నియోజకవర్గంలో అందరికీ అమలు చేస్తాం.పని చేసే ప్రభుత్వాన్ని దీవించండి.కారు గుర్తుకు ఓటేయండి భారీ మెజార్టీతో గెలిపించండి.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు భాహునూతుల సరేందర్,మాజీ ఎంపీపీ దూలిపాల రామచంద్రయ్య,మాజీ మార్కెట్ చైర్మన్ కామెర్ల జానయ్య,మండల ప్రధాన కార్యదర్శి వెంకటాచారి,జిల్లా బీఆర్ఎస్ నాయకులు కలకొండ వెంకటేశ్వర్లు, మండలం మహిళా అధ్యక్షురాలు మాద ధనలక్ష్మి,జిల్లా రైతు సమన్వయ డైరెక్టర్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులుశ్యాంసుందర్ రెడ్డి, బీసీసీబీ డైరెక్టర్ జయరాం నాయక్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ గుండెబోయిన వెంకన్న యాదవ్,గుండె బోయినా కోటేష్ యాదవ్, సర్పంచులు,శ్రీనివాస్ రెడ్డి,బాల్తీ శ్రీనివాస్,సుశీల్ నాయక్ శ్రీనివాస్, జోన్నలగడ్డ రమేష్ రెడ్డి,మండల నాయకులు కొనకంచి సత్యం,బోలిశెట్టి వెంకటేశ్వర్లు, చంద్రమౌళి,కొనకంచి సత్యనారాయణ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు సైదులు,మండల యూత్ అధ్యక్షుడు కాంతారావు నాయక్, ఎంపీటీసీ రవి నాయక్,గ్రామశాఖ అధ్యక్షులు మంగ్త నాయక్, బాలు నాయక్,సైదా నాయక్,మాజీ ఎంపీటీసీ కిషన్ నాయక్,మాజీ సర్పంచ్ పోలగాని నర్సింహా, మడుపు వెంకటేశ్వర్లు, రవి నాయక్,బాలు నాయక్, సైదా నాయక్,నాగు నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## పినపాక నియోజకవర్గ ప్రస్తుత ఎమ్మెల్యేకు

## మాజీ ఎమ్మెల్యేకి డబ్బు మద్యం పంచకుండా గెలిచే దమ్ముందా

## ప్రమాణం చేసి బరిలో దిగుదాం సిద్ధమా

### స్వతంత్ర అభ్యర్థి పాల్వంచ దుర్గ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నవంబర్ 23(వార్త మిర్రర్):పినపాక ఎన్నికల ప్రచారం ఘాట్ వ్యాఖ్యలతో సవాళ్లతో హీటెక్కింది. గురువారం స్వతంత్ర అభ్యర్థి పాల్వంచ దుర్గ ప్రచారంలో భాగంగా పెంటన్న గూడెం గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే నవంబర్ 30 వ తారీకు జరగనున్న శాసనసభ ఎన్నికలలో డబ్బు మద్యం పంచకుండా గెలిచే దమ్ముందా అంటూ ఘాట్ సవాల్ విసిరింది. గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ మన దగ్గరలో ఉన్న భద్రాద్రి పవర్ ప్లాంట్ లో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికులతో పనులను చేపిస్తున్నారని, ఇక్కడ ఉన్న వారికి ఉపాధి అవకాశాలు లేకుండా ఈ రాజకీయ నాయకులు చేస్తున్నారని స్వతంత్ర అభ్యర్థి పాల్వంచ దుర్గ తీవ్రంగా ఆరోపించారు. రోడ్డు రోలర్ గుర్తుపై ఓటు వేసి తనని గెలిపించండి. గెలిపించిన తర్వాత అర్హులైనటువంటి అందర్నీ భద్రాద్రి పవర్ ప్లాంట్ లో ఉపాధి కల్పిస్తానని సందర్భంగా హామీ ఇస్తున్నానని చెప్పారు. అదేవిధంగా నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులందరికీ ఉచిత విద్యను కల్పించేందుకు కృషి చేస్తాను పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించేలా నా వంతు ప్రయత్నం చేస్తాను అని అన్నారు. నాకు కార్యకర్తలు డబ్బులు లేవు మీరే నా కార్యకర్తలు కాబట్టి మీరు అందరూ నా నమూనా నెంబరు 15 రోడ్ రోలర్ గుర్తు కి ఓటు వేసి గెలిపించండి అని విజ్ఞప్తి చేశారు.



## ఆలేరు 10 వ వార్డ్ లో గడప గడపకు ఆరు గ్యారెంటీలతో ప్రచారం లో దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఆలేరు వార్త మిర్రర్ నవంబర్ 23:ఆలేరు పట్టణంలో బూత్ నంబర్ 186 ఎస్సీ కాలనీ లో కాంగ్రెస్ పార్టీ ఎం ఎల్ ఏ అభ్యర్థి బీర్ల ఐలయ్య చెయ్యి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, తెలంగాణ ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రకటించారని, మహాలక్ష్మి, రైతు భరోసా,గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు,యువ వికాసం, చేయూత వివిధ డిక్లరేషన్ లను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీతోనే పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎంతోమంది కోసం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని,కావున కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆలేరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏం ఏ ఏజాజ్, సుక్క రామస్వామి, గుండె అన్నపూర్ణ, సంగి నీలయ్య, సుక్క మాతయ్య, కొనపురం యాదయ్య, సిరిపురం ఎల్లయ్య, సుక్క పరుశురాం సుక్క సుధాకర్, సంగి రాజు, ఇంజ సురేష్, కోనపురం కరుణాకర్, గూడెపు ఉదయ్, కోనపురం నర్సింగ్, తుడి కృష్ణ, జంగ పరుశురాం, సిరిపురం రఘుపతి, కోనపురం నరేష్, దర్శనం సుధాకర్, కోనపురం అజయ్, కోనపురం పవన్, గ్యార సాగర్ తదితరులు పాల్గొన్నారు



## అడ్డగూడూరు మండలంలో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సార్ బర్త్డే వేడుకలు ఘనంగా జరిగాయి

అడ్డగూడూరు వార్త మిర్రర్ న్యూస్అడ్డగూడూర్ మండలంలో బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ సార్ పుట్టిన రోజు వేడుకలలో పాల్గొన్న తుంగతుర్తి అభ్యర్థి బొడ్డు కిరణ్ అసెంబ్లీ అధ్యక్షులు కొంగరి బాలరాజ్ అడ్డ గూడూర్ మండల అధ్యక్షులు మందుల నాగరాజు వారితో బోడ రవీందర్ గూడెల్లి నరేష్ చీకటి వెంకన్న మందుల చంటి శివ మండల నాయకులు పాల్గొనడం జరిగింది



## ఇటిక్యాల లో ఇంటింటికి ప్రచారం చేసిన బిఆర్ఎస్ శ్రేణులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 23రాయికల్ మండలంలో ఇటిక్యాల గ్రామంలో ఈరోజు జగిత్యాల బి ఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఎం సంజయ్ కుమార్ మద్దతుగా రాయికల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మారంపల్లి రాణి సాయి కుమార్ 39 పోలింగ్ బూత్ లోని ఎస్సీ కాలనీలో ఇంటింటి ప్రచారం చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ, మేనిఫెస్టో లో పెట్టిన పథకాల గురించి అవగాహన కల్పిస్తూ గడపగడపకు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నీరటి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ ఉత్కం రాధాసాయ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరు వేణు, బిఆర్ఎస్ అధ్యక్షులు స్వామి రెడ్డి, వార్డు సభ్యులు వేల్పుల లక్ష్మణ్, బి ఆర్ఎస్ మహిళలు చంద రాధా, మల్యాల లత, తమిట గంగు, బూఖ్యలక్ష్మి, నాయకులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.రాయికల్ మండలంలోని మూటపల్లి గ్రామం లో ఇంటింటి ప్రచారం లో పాల్గొన్న జడ్పిటిసి జాదవ్ అశ్విని.వారి వెంట సర్పంచ్ బెక్కం తిరుపతి,గ్రామ శాఖ అధ్యక్షుడు విష్ణు,మహిళా అధ్యక్షురాలు వనజ యువాధ్యక్షుడు, కార్యకర్తలు ,మహిళలు పాల్గొన్నారు.




## ప్రపంచ స్థాయిలో సత్తా చాటిన ప్రదీప్ కు లయన్ కె.వి రమేష్ రాజు ఘన సన్మానం

### దేశం గర్వించదగ్గ గోల్డ్ మెడల్ కైవసం ప్రవృత్తిలో రాణింపు పోటీ ఎక్కడైనా పథకాలు అతని చెంతన చేరువ

వార్త మిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి నవంబర్ 23 వృత్తిలో రాణిస్తూనే తాను మక్కువ పెంచుకున్న ప్రవృత్తిని ఏనాడు వీడలేదు. రోజురోజుకు ప్రావీణ్యం పెంచుకుంటూ తన ప్రతిభను చాటిన ప్రదీప్ కుమార్. భారతావని గర్వించదగ్గ గోల్డ్ మెడల్ కైవసం చేసుకుని అందరి దృష్టిని ఆకర్షిస్తూ పట్టుదలకు కృషితోడైతే ఏదైనా సాధించవచ్చు అని నిరూపించాడు. స్వదేశానికి తిరిగి వస్తున్న సందర్భంగా ఆయనను లయన్ కె.వి రమేష్ రాజు శంషాబాద్ ఎయిర్ పోర్టులో కలుసుకొని పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఇబ్రహీంపట్నంలో పుట్టి పెరిగిన పి. ప్రదీప్ కుమార్ కు చిన్నప్పటినుంచి క్రీడలు అంటే ఇష్టం. నిత్యం పట్టు వదలని విక్రమార్కుడిలా సాధన చేస్తూ వస్తున్నాడు. వృత్తి వేరైనా ఆయనకు ఇష్టమైన ప్రవృత్తిని కొనసాగిస్తూనే ఉన్నాడు. ప్రస్తుతం రాచకొండ పోలీస్ కమిషనరేట్ లో అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్ గా విధులు నిర్వర్తిస్తున్న ఆయన ప్రపంచ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబర్చారు. ఈ నెల 18న కిరిగిస్తాన్ దేశంలోని బిస్కెక్ నగరంలో జరిగిన ప్రపంచ స్థాయి( ఓపెన్ వరల్డ్ కప్2023) పోటీలలో 82.5 వెయిట్ క్యాటగిరిలో మొత్తం 422.5 కిలోల బరువు ఎత్తి ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం కైవసం చేసుకున్నారు. గతంలో పలు బహుమతులు సాధించిన ఆయన దేశస్థాయిలో అరుదైన పథకం అందుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఆయన సాధించిన విజయాలు ఎందరికో ఆదర్శప్రాయంగా మారుతున్నాయి. కష్టంతో కాకుండా ఇష్టపడి ముందుకు సాగితే ఎంచుకున్న మార్గంలో సులభ ప్రయాణం చేసే అవకాశం ఏర్పడుతుందనే దానికి నిలువెత్తు నిదర్శనంలా నిలిచారు. ఎంచుకున్న రంగంలో రాణించి తాను పుట్టిన గడ్డకే కాకుండా భారత అవనికి మంచి పేరు తీసుకువచ్చిన ప్రదీప్ కుమార్ ను పలువురు అభినందిస్తున్నారు. మరెన్నో కీర్తి పథకాలు ఆయన ఖాతాలో చేరాలని,ప్రియ మిత్రుడు లయన్ కె వి రమేష్ రాజు ఆకాంక్షించారు.



## గడప గడపకు ఆరు గ్యారంటీల ప్రచారం

ఆలేరు వార్త మిర్రర్ నవంబర్ 23:ఆలేరు పట్టణం 11వ వార్డు 179 బూత్ లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేఅభ్యర్థి బీర్ల ఐలయ్య చెయ్యి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆలేరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏం ఏ.ఏజాజ్ మరియు ఆలేరు సింగిల్ విండో డైరెక్టర్ కట్టెగొమ్ముల. విద్యాసాగర్ రెడ్డి మరియు మాజీ ఎంపీటీసీ ఎండి జైనుద్దీన్ విచ్చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో ఆలేరు యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు జూకంటి.సంపత్, మొరిగాడి.సిద్దిలక్ష్మి, ఎండి గౌస్, యూత్ కాంగ్రెస్ నాయకులు అయిలీ. భార్గవ్, కమటం. నాగరాజు, మల్లేష్ జల్లి.కిరణ్, మహేష్ వెంకటస్వామి, పొగాకుల.మల్లయ్య, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమల ప్రభుత్వం కావాలో.! సంక్షోభాల ప్రభుత్వం కావాలో మునుగోడు ప్రజలు తేల్చుకోవాలి

### 6వ వార్డ్ ఉపాధ్యక్షులు- రావుల లింగస్వామి



చౌటుప్పల్,వార్త మిర్రర్: చౌటుప్పల్ మున్సిపాలిటీ ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేస్తున్న ప్రభుత్వం కావాలో.! రాష్ట్రాన్ని సంక్షోభంలో పడేసే ప్రభుత్వం కావాలో.! మునుగోడు నియోజకవర్గ ప్రజలు తెలుసుకోవాలని 6వ వార్డ్ ఉపాధ్యక్షుడు - రావుల లింగస్వామి అన్నారు. నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ఇంటింటికి సంక్షేమ పథకాలను అందించిన ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మన పైన ఉందని తెలిపారు.




## సూర్య వర్మ చిత్రాన్ని ఆదరించండి

### జిల్లాలో షూటింగ్..స్థానిక కళాకారులకు అవకాశం

మందమర్రి, నవంబర్ 23,వార్త మిర్రర్:-ఉమా క్రియేషన్స్ బ్యానర్ పై నిర్మాణమైన సూర్య వర్మ చిత్రాన్ని అన్ని వర్గాల ప్రజలు ఆదరించాలని చిత్ర బృందం గురువారం ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సూర్యవర్మ చిత్రానికి మురళి కాసర్ల దర్శకత్వం వహించగా, జిల్లాలోని గుడిపేట, గుల్లకోట, తిమ్మాపూర్, వెంకటాపూర్ తదితర పరిసర ప్రాంతాల్లో చిత్రానికి సంబంధించిన పాటలు, ఫైట్స్ తదితర ముఖ్యమైన సన్నివేశాలు చిత్రీకరించామని తెలిపారు. దీంతో టాక్ పార్ట్ పూర్తయిందని శరవేగంగా పూర్తి అయ్యిందని, పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి చేసుకొని త్వరలోనే సినిమాను విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. చిత్రం పూర్తిగా యాక్షన్ చిత్రమని, చిత్రంలో మంచిర్యాల, మందమర్రి, బెల్లంపల్లి తదితర ప్రాంతాల స్థానిక కళాకారులు నటించారన్నారు. చిత్రంలో నటీనటులు సాయి ప్రణీత్, పునర్వి,సుచరత, కాసర్ల మురళి, ప్రణీత, మీను, కల్పనా, నెహ్రూ బాబు, జిల్పేకర్, జివి రాము నటించగా డిఓపి ప్రసాద్, ఎడిటర్ కె శ్రీనివాస్, స్టిల్స్ సుధాకర్ రావు, కొరియోగ్రఫీ సుధాకర్, మల్లేష్,కథ, మాటలు, స్క్రీన్ ప్లే, థ్రిల్స్,నిర్మాత,సంగీతం, దర్శకత్వం, మురళి కాసర్ల లు వహించారు.



## ఓయూ విద్యార్థుల మద్దతు బాల్క సుమన్ కే ఓయూ జేఏసీ విద్యార్థి నాయకులు

మందమర్రి, నవంబర్ 23,వార్త మిర్రర్:-ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల మద్దతు ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి, ఉద్యమ నాయకుడు బాల్క సుమన్ కేనని ఓయూ జేఏసీ విద్యార్థి నాయకులు తెలిపారు. గురువారం పట్టణ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ,ఉస్మానియా యూనివర్సిటీలో చదువుకునే ప్రతీ విద్యార్థి వెన్నంటే బాల్క సుమన్ ఉంటూ,వారి బంగారు జీవితాలకు బాటలు వేస్తున్నాడన్నారు. విద్యార్థి నాయకుడిగా, తెలంగాణా ఉద్యమకారుడిగా తనదైన ముద్ర వేసుకొని, తన తోటి మిత్రులనే కాక ఎంతో మంది ఓయూ విద్యార్థులు నేడు రాష్ట్రంలోనే అత్యున్నత స్థాయిలో ఉండటంలో బాల్క సుమన్ కృషి ఎంతగానో ఉందని తెలిపారు. కొందరు బాల్క సుమన్ పై బురద జల్లే ప్రయత్నంగా చెన్నూరు నియోజకవర్గంలో ఓయూ జేఏసీ విద్యార్థుల పేరుతో అసత్య ప్రచారాలు నిర్వహిస్తున్నారని, అలాంటి వాళ్లకు చెన్నూరు ప్రజలు నమ్మవద్దని, ఒక్క అవకాశం ఇచ్చిన చెన్నూరు నియోజకవర్గాన్ని బాల్క సుమన్ వేల కోట్ల నిధులు మంజూరు చేయించి ఎన్నో అభివృద్ధి పనులు చేయిస్తుంటే, ఆయనను రాష్ట్రానికి బహుమతిగా ఇచ్చిన ఉస్మానియాకు ఎంత చేస్తున్నాడో చెప్పాల్సిన అవసరం లేదన్నారు.నియోజకవర్గ ప్రజలు సుమన్ కు వ్యతిరేకంగా చేసే తప్పుడు ప్రచారాలను నమ్మరాదని, మరోసారి ఉద్యమ నేత బాల్క సుమన్ ను గెలిపించుకోవాలని కోరారు. బాల్క సుమన్ కు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్న ఓయూ జేఏసీ విద్యార్థి నాయకులమని చెప్పుకుంటున్నా వారికి,ఓయూ విద్యార్థి జేఏసీ కీ ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు పి రమేష్, కె శశిపాల్, ప్రవీణ్ చారి, కే శివ, మేకల రవి, కార్తీక్, ప్రవీణ్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు



## దుర్గం అశోక్ కే ఎస్సీ ఉపకులాల మద్దతు

మందమర్రి, నవంబర్ 23,వార్త మిర్రర్:-జరనున్న సార్వత్రిక ఎన్నికల్లో చెన్నూరు నియోజకవర్గ బిజెపి అభ్యర్థి దుర్గం అశోక్ కు ఎస్సీ ఉప కులాల రాష్ట్ర కమిటీ మద్దతు ఉంటుందని కమిటీ సభ్యులు తెలిపారు. గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ,నియోజకవర్గంలోని ఎస్సీ ఉపకులాల బంధావులు దుర్గం అశోక్ కు మద్దతు ప్రకటిస్తూ,ఆయనను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.అశోక్ స్థానికుడని,అనునిత్యం ప్రజా సేవకుడుగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని,ప్రజల అభివృద్ధి కోసం తపించే గొప్ప మానవతావాది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఉపకులాల రాష్ట్ర ఐక్యవేదిక అధికార ప్రతినిధి టేకుమట్ల సంజయ్, ఉపాధ్యక్షులు కామెర లక్ష్మణ్ ,బేడ బుడగ జంగాల రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చింతల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## కుంభం రాములు గౌడ్ మృతి బాధాకరం

### కుంభం రాములు గౌడ్ ధశధిన కార్యక్రమంలో పాల్గొన్న నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్ చింతపల్లి జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి

చింతపల్లి, వార్త మేటర్ నవంబర్ 23చింతపల్లి మండలం కుర్మేడు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుంభం శ్రీశైలం గౌడ్ తండ్రి కుంభం రాములు గౌడ్ మృతి బాధాకరమని నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్ చింతపల్లి జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి అన్నారు.గురువారం కుర్మేడు గ్రామంలో రాములు గౌడ్ దశదిన కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులుఅర్పించారు.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మూడు రంగుల జెండాలతో జన సముద్రంగా మారిన కాంగ్రెస్ విజయబేరి సభ

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 23మానకొండూర్ నియోజకవర్గ పరిధిలోని రేణుకుంట టోల్ ప్రజా ఆవరణలో కాంగ్రెస్ పార్టీ విజయ భేరి సభ నిర్వహించారు. ఈ కార్యక్రమనికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా.కవ్వంపల్లి సత్యనారాయణ కి మద్దతుగా మానకొండూర్ విజయబేరి సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి.అనంతరం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఎన్నికలు తెలంగాణ భవిష్యత్తు నిర్వహించే ఎన్నికలు రాచరిక పాలన ఉండాలో..ప్రజల పాలన ఉండాలో నిర్వహించే ఎన్నికలు,రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే మీ బిడ్డ నాకు అత్యంత ఆత్మీయుడు డా.కవ్వంపల్లి ని గెలిపించండి మానకొండూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నేను తీసుకుంటా ,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నియోజకవర్గంలో డిగ్రీ కళాశాల మండలానికి 30 పడుకల ఆసుపత్రి నిర్మిస్తాం.బెజ్జంకి మండలాన్నీ సిద్దిపేట జిల్లాలో కలుపుతాం అన్నారు.అనంతరం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో తెలంగాణ ఉద్యమకారుడు నూస్తులాపూర్ సింగిల్ విండో మాజీ చైర్మన్ అలువాల కోటి, గన్నేరువరం ఎంపీపీ లింగాల మల్లారెడ్డి, బెజ్జంకి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గూడెం సర్పంచ్ ద్యావ శ్రీనివాస్ రెడ్డి మరియు పలువురు బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు,పార్టీ కుటుంబ సభ్యులు,తదితరులు,పాల్గొని విజయవంతం చేశారు.



## బీఆర్ఎస్ పార్టీని వీడిన బొత్య తండా ప్రజలు

### వద్త్య దేవేందర్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో భారీ చేరిన బొత్య తండా ప్రజలు.బాలు నాయక్ గెలుపే లక్ష్యంగా పని చేస్తామన్న బొత్య తండా వాసులు

చింతపల్లి, వార్త మిర్రర్ నవంబర్23చింతపల్లి మండలం బొత్య తండాకి చెందిన బీఆర్ఎస్ నాయకులు, తండా ప్రజలు మూకుమ్మడిగా బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ వద్త్య దేవేందర్ నాయక్ గారి ఆధ్వర్యంలో బాలు నాయక్ సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. నూతనంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే అభ్యర్థి బాలు నాయక్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వద్త్య దేవేందర్ నాయక్ మాట్లాడుతూ రానున్న రోజులలో బొత్య తండాను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. బాలు నాయక్ గారితోనే దేవరకొండ అభివృద్ధి చెందుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం సమిష్టిగా బొత్య తండా ప్రజలు కృషి చేయాలనీ వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో రామావత్ రాజు నాయక్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొర్ర పవన్, రామావత్ జామ్లా నాయక్, రామావత్ రవి, రామావత్ రాములు, జరుపుల పత్య,రామావత్ రవి, రామావత్ బధ్య, రామావత్ లక్ష్మణ్, రామావత్ నరేష్ లతో పాటు వంద కుటుంబాలు చేరారు. కార్యక్రమంలో ఎంపిటిసి కొర్ర చందు నాయక్, వార్డు మెంబర్ రామావత్ మహేష్, కాంగ్రెస్ నాయకులు మధు,జరుపుల కుమార్,రవి, నరేష్ సతీష్, రవి, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# గెలుపు వాకిట తడబడుతున్న కాంగ్రెస్ నాయకత్వం

క్యాడర్ ను సమన్వయం చేయడంలో పార్టీ నాయకులు, ఇన్చార్జులు ఫెయిల్

ఇప్పటికైనా మండల, గ్రామస్థాయి నేతలకి కీలక బాధ్యతలు అప్పగించాలి

సొంత సిబ్బందితో పర్యవేక్షణ సరే కానీ అంతా తామే అంటే కొంప మునిగే ప్రమాదం

మూస ప్రసంగాలు కాదు... గెలిస్తే ప్రజలకు ఏమీ చేస్తారో రాజగోపాల్ రెడ్డి చెప్పాలి

మునుగోడు ప్రజల కోసం ప్రత్యేక మేనిఫెస్టో రిలీజ్ చేయాలి



**( వార్తా మిర్రర్ ప్రత్యేక ప్రతినిధి )**

రాష్ట్రవ్యాప్తంగా వీస్తున్న కాంగ్రెస్ పవనాలు మునుగోడు లోనూ కమ్ముకున్నాయి. అయినా గెలుపు వాకిట ఎందుకో కాంగ్రెస్ పార్టీ నాయకత్వం తడబడుతున్నట్లు కనబడుతోంది. 2018 ఎన్నికల్లో మునుగోడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేరు ప్రకటించగానే, ఆయన గెలుపు ఖాయమన్న టాక్ సర్వత్రా వినిపించింది. ఇప్పుడెందుకో మిశ్రమ స్పందన కనిపిస్తోంది. అయినా రాజగోపాల్ రెడ్డి విజయవకాశాలను కొట్టి పారేయలేము. మునుగోడు నియోజకవర్గం నుంచి ప్రధాన పార్టీల తరపున పోటీ చేస్తున్న అభ్యర్థుల గుణాగణాలను పరిశీలిస్తే... కోమటిరెడ్డి అగ్రస్థానంలో నిలుస్తారనడంలో అతిశయోక్తి లేదు. అయినా, ఇంకా ఆయన గెలుపు పై గ్యారెంటీ కనిపించడం లేదంటే... అది కాంగ్రెస్ పార్టీలో కనిపిస్తున్న సమన్వయ లోపమేనన్నది నిర్వివాదాంశం. ఇంకా ఎన్నికల ప్రచారం ముగియడానికి కేవలం ఐదు రోజుల వ్యవధి మాత్రమే ఉన్నది. అయినా ఇప్పటివరకు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలు, రెండు మున్సిపాలిటీలలో కాంగ్రెస్ శ్రేణులు ప్రచారాన్ని పతాకస్థాయిలోకి తీసుకువెళ్లడంలో వెళ్లడంలో విఫలమయ్యారు. దానికి రెండే రెండు కారణాలు కనిపిస్తున్నాయి. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వెంట గతంలో కాంగ్రెస్ వీడి, ఇటీవల తిరిగి కాంగ్రెస్ లో చేరిన నాయకులు... పాత కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కలుపుకుపోవడంలో నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారు. కేవలం తమ వర్గానికి తమ వెంట వచ్చిన వారికి మాత్రమే ప్రాధాన్యతను ఇస్తుండడంతో, పాత కాంగ్రెస్ శ్రేణులు ప్రచారంలో అంటి ముట్టనట్లుగా పాల్గొంటున్నారు. ఇక, ఇన్చార్జులుగా వచ్చినవారు కూడా, ఇరువర్గాలను సమన్వయం చేయడంలో పూర్తిగా ఫెయిల్ అయ్యారనే టాక్ వినిపిస్తోంది. ఏ మండలానికి ఆ మండలం ఇన్చార్జులుగా రాజగోపాల్ రెడ్డికి సన్నిహితులమని చెప్పుకునే వ్యక్తులు వ్యవహరిస్తున్నారు. వారు కేవలం ఆర్థిక లావాదేవీల పర్యవేక్షణ కే పరిమితం అవుతుండడం విచారకరం. ఇన్చార్జులుగా వ్యవహరించేవారు పార్టీలోని కీలక నాయకులను, కార్యకర్తలను సమన్వయం చేసి ప్రచారాన్ని ముందుండి నడిపించాల్సింది పోయి, తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఇన్చార్జిలుగా వ్యవహరించేవారు మండలం, గ్రామ సీనియర్ నాయకులను గుర్తించి వారికి కీలక బాధ్యతలు అప్పగించే దిశగాచర్యలు చేపట్టాలి. కీలకమైన ఈ ఆరు రోజుల వ్యవధిలో ప్రచార పర్వాన్ని పతాక స్థాయికి తీసుకువెళ్లి, గెలుపుకు దోహదపడే విధంగా కృషి చేయాలి. మునుగోడు కాంగ్రెస్ పార్టీలో మరొక పెద్ద లోపం ఏమిటంటే... కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కార్యాలయ సిబ్బంది పెత్తనమే. ఆర్థిక లావాదేవీల వరకు వారి పర్యవేక్షణ సరే సరే కానీ అన్నింటా తమదే పెత్తనం అంటేనే కార్యకర్తలు అసంతృప్తికి గురవుతున్నారు. ఎన్నికల్లో పాల్గొనడం అంటేనే ఖర్చుతో కూడుకున్న పని. ఆర్థిక లావాదేవీలను పర్యవేక్షిస్తున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కార్యాలయ సిబ్బంది కార్యకర్తలను ఏదో తమ వ్యక్తిగత జీతగాళ్లు అన్నట్లుగా ట్రీట్ చేస్తుండడం వారి అసహనానికి కారణమవుతోంది. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను నరనరాన జీర్ణించుకొని, కోమటిరెడ్డి సోదరులు అంటే ఉన్న అభిమానంతో పనిచేస్తున్న వారి ఆత్మ గౌరవం దెబ్బతినే విధంగా వ్యవహరించడం సరికాదని వారు గుర్తించాలి. ఇకపోతే, మునుగోడు కాంగ్రెస్ పార్టీ బలం... బలహీనత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డే. ఆయనే స్టార్ క్యాంపెయినర్... అభ్యర్థి కూడా. రాజగోపాల్ రెడ్డి ప్రసంగాలన్నీ మూస ధోరణిలో కొనసాగుతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఎంతసేపు ప్రత్యర్థులను తిట్టిపోస్తూ, మాస్ ను ఆకట్టుకునే ప్రయత్నాన్ని చేస్తున్నారు. మునుగోడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే, నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలను ఎలా పరిష్కరిస్తారో వివరించడంలో ఆయనెందుకో తడబాటు ప్రదర్శిస్తున్నారు. 2018లో మునుగోడు ఎమ్మెల్యేగా విజయం సాధించిన తర్వాత, ప్రభుత్వ సహకారలేమి వల్ల తాను ఆశించిన అభివృద్ధి చేయలేకపోయానని, అందుకే పదవి త్యాగం చేశానని చెబుతున్న ఆయన, ఈసారి రానున్నది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని... తాను ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించబోతున్నానని పేర్కొంటున్నారు. అంతవరకు అంతా బాగానే ఉంది. కానీ ఈ నియోజకవర్గ సమస్యలపై తనకుపూర్తి అవగాహన ఉందని, ప్రతి ప్రాంతంలోని సమస్యను ఆకలింపు చేసుకున్నానని, వాటిని పరిష్కరించడానికి, తనకు ఒక కార్యాచరణ ప్రణాళిక ఉందని ప్రజలకు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టంగా వివరించలేకపోతున్నారు. మునుగోడు సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి, ఈ ప్రాంత యువతి యువకుల ఉద్యోగ కల్పనకు, మహిళా సాధికారితకు తాను చేపట్టబోయే కార్యక్రమాలను వెల్లడిస్తూ ఒక ప్రత్యేక మేనిఫెస్టో రిలీజ్ చేసి, అమలుపు కృషి చేస్తానని హామీ ఇస్తే... ప్రజలు ఆయన మాటని విశ్వసించే అవకాశం ఉంది. ఎందుకంటే మాట తప్పని నాయకుడిగా రాజగోపాల్ రెడ్డికి మంచి పేరే ఉంది. చూడాలి మరి గెలుపుకు అడుగు దూరంలో ఆయన ఆ లక్ష్యాన్ని చేదిస్తారా?, లేకపోతే చతికిల పడతారా అన్నది కాలమే సమాధానం చెబుతుంది.

**మునుగోడు కాంగ్రెస్ బలం... బలహీనత కోమటిరెడ్డే**

**“చే”జారుతున్న కాంగ్రెస్ శ్రేణులు... లోపం ఎక్కడుంది?**

**ఉప ఎన్నికల మూడ్ లోనే ప్రజలు... పార్టీల కార్యకర్తలు**

**రాజగోపాల్ రెడ్డి పై ప్రజల్లోను పార్టీ కార్యకర్తల్లోనూ భారీ అంచనాలు**

**ఆ అంచనాలను అభినవ కర్ణుడి గా పేరొందిన రాజన్న అందుకునేనా? గెలుపు మంత్రాన్ని పఠించే నా??**

**రేపటి వార్త మిర్రర్ దినపత్రికలో ప్రత్యేక కథనాన్ని చదవండి... చదివించండి!**



## అవినీతి బీఆర్ఎస్..

# అబద్ధాల కాంగ్రెస్

బీజేపీ అధికారంలోకి వస్తే అధికారికంగా తెలంగాణ విమోచనదినం

పెట్రోల్, డీజిల్‌పై వ్యాట్ తగ్గిస్తాం..

ధరణి పేరిట లాక్కున్న భూములను తిరిగిస్తాం

కాళేశ్వరం అవినీతిపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ చేయిస్తాం

మైనార్టీ రిజర్వేషన్లను ఎత్తివేస్తాం..

బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా

సంగారెడ్డి అర్బన్, నవంబరు 23 : అవినీతి బీఆర్ఎస్, అబద్దాల కాంగ్రెసను నమ్మొద్దని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పేర్కొన్నారు. సంగారెడ్డిలోని గంజిమైదాన్‌లో బీజేపీ సకల జనుల సంకల్ప సభను గురువారం నిర్వహిం చారు. ముఖ్య అతి?థిగా హాజరైన ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని మరిచి కుటుంబ పాలనకే పరిమితమైందని విమర్శించారు. ధరణి పోర్టల్ ద్వారా ప్రభుత్వం గుంజుకున్న పేదల భూములను బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే తిరిగిస్తామని హామీ ఇచ్చారు. కేసీఆర్‌కు ఏటీఎంలా మారిన కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ చేయించి బాధ్యులను జైలుకు పంపుతామన్నారు. మైనార్టీ రిజర్వేషన్లు ఎత్తేసి ఓబీసీ, ఎస్సీ, ఎస్టీలకు న్యాయం చేస్తామని, సెప్టెంబరు 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని, పెట్రోల్, డీజిల్‌పై వ్యాట్ తగ్గిస్తామని హామీ ఇచ్చారు. పేదలు ఇళ్ల ఇంటి నిర్మాణా నికి సాయం, ఏడాదికి ఉచితంగా నాలుగు సిలిండర్లు, విద్యార్థులకు ల్యాప్‌టాపలు ఇస్తామని, ఉద్యోగ నియామ కాలు చేపడుతామని తెలిపారు. ఆయుష్మాన్ భారత్ కింద రూ.10 లక్షల వరకు హెల్త్ కవరేజ్, స్వయం సహాయక సంఘాలకు గ్రూపులకు రుణాలు మంజూరు చేస్తామన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ సర్కార్లు వస్తే ప్రజలు నష్టపోతా రన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఒక్కటీ అమలు కావడం లేదని విమర్శించారు. సంగారెడ్డిలో పులి మామిడి రాజు, నారాయణఖేడ్‌లో సంగప్ప, జహీరాబాద్‌లో రాంచందర్‌ను గెలిపించాలని ఆయన కోరారు.

**సిద్దిపేట పెత్తనం సంగారెడ్డికి అవసరమా?**

తొమ్మిదేళ్ల పాలనలో సంగారెడ్డిని బీఆర్ఎస్ అభివృద్ధి చేయలేకపోయిందని సంగారెడ్డి బీజేపీ అభ్యర్థి పులిమామిడి రాజు ఆరోపించారు. డంప్‌యార్డుకు శాశ్వత పరిష్కారం చూపలేకపోయిందన్నారు. సర్కారు నిధులు ఒక కుటుంబానికే పరిమితమయ్యాయన్నారు. తండాల్లో నీళ్ల రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఎర్దనూరు గుట్టల ను క్వారీలతో పిండి చేస్తున్నారని పేర్కొన్నారు. సంగారెడ్డి నిధులు సిద్ధిపేటకు తరలించుకుపోతున్నారని, సిద్ధిపేట పెత్తనం మనకు అవసరమా? అని ప్రశ్నించారు. తనను గెలిపిస్తే ఐటీ హబ్, మెట్రో తీసుకొస్తానన్నారు. బీఆర్ఎస్ నాయకులు రాబంధుల్లా మారారని నారాయణఖేడ్ అభ్యర్థి సంగప్ప అన్నారు. గల్లీలో కానీ.. ఢిల్లీలో కానీ లేని కింగ్రెస్ ఎలా గ్యారెంటీలు ఇస్తుందని ప్రశ్నించారు. కర్ణాటక మాజీ మంత్రి, ఔరాద్ ఎమ్మెల్యే ప్రభుచౌహాన్, బీజేపీ జహీరాబాద్ అభ్యర్థి రాంచందర్, జిల్లా అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి హన్మంత్‌రెడ్డి, నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, జగన్, చంద్రశేఖర్, సంగమేశ్వర్, వేణుమాధవ్, నర్సారెడ్డి, గురు వారెడ్డి, మహేందర్, అశ్వంత్, రవిశంకర్ పాల్గొన్నారు.

# చర్లగూడెం ప్రాజెక్టులు పూర్తి కావాలంటే మళ్లీ బిఆర్ఎస్ అధికారంలోకి రావాలి

**సాగునీటి ప్రాజెక్టులు పూర్తి కావాలన్నా...**

**పల్లెలన్నీ సస్యశ్యామలం కావాలన్నా ప్రజలంతా బి.ఆర్.ఎస్ కే మద్దతు ఇవ్వాలి**

**ఏడాది కాలంలోనే 570 కోట్లతో నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు**

**ప్రతి గ్రామంలో 50 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణం**

**కెసిఆర్ ఇచ్చిన హామీ ప్రజలంతా బీఆర్ఎస్ వైపు**

**మునుగోడు ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి**

**పల్లె పల్లెలో కూసుకుంట్ల ప్రచారానికి మహిళలు హారతులతో ఘన స్వాగతం**









**వార్త మిర్రర్ - నాంపల్లి**

మునుగోడు నియోజకవర్గంలో సాగునీటి కోసం నిర్మిస్తున్న ప్రాజెక్టులు పూర్తి కావాలంటే పల్లెలన్నీ సస్యశ్యామలంగా మారాలంటే కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మునుగోడు బిఆర్ఎస్ అభ్యర్థి కూసు కుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతితో కలిసి మండలంలోని నర్సింహుల గూడెం, జాన్ తండా, రామదాసు తండా, పెద్దాపురం, తిరుమలగిరి , మల్లపు రాజు పల్లి, తుంగపాడు, టి పి గౌరారం, స్వాములవారి లింగోటం, వడ్డేపల్లి, చిట్టెంపాడ్, నెవిళ్ళగూడెం, దామెర, నేరెళ్ళపల్లి గ్రామాలలో ఆయన ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాలలో బిఆర్ఎస్ శ్రేణులు గ్రామస్తులు స్వచ్ఛందంగా హారతులతో, బోనాలతో, కోలాటాలతో, డీజేలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో గెలిచిన సంవత్సర కాలంలోనే రూ.570 కోట్లతో నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు, ఆ పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో 40 నుంచి 50 లక్షల రూపాయలతో సి సి రోడ్లు నిర్మించినట్టు తెలిపారు. ఈ సంవత్సర కాలంలోనే నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేసినట్లు ఆయన వివరించారు. మునుగోడు నియోజకవర్గంలో నిర్మిస్తున్న లక్ష్మణ పురం, చర్ల గూడెం ప్రాజెక్టులు పూర్తి కావాలి అంటే తెలంగాణ రాష్ట్రంలో ముచ్చటగా మూడవసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ పదవి బాధ్యతలను చేపట్టాలన్నారు. రాష్ట్రప్రభుత్వ ఏర్పాటు చేస్తే ప్రతి ఒక్కరికి కెసిఆర్ బీమా తో ఏదైనా ప్రమాదం సంభవిస్తే రూ 500000లు, 400రూ గ్యాస్ సిలిండర్ 15 లక్షల వరకు ఆరోగ్య రక్షణ సౌభాగ్య లక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు నెలకు రూ 3000 భృతి, రైతుబంధు సహాయం 16,000 లు ఆసరా పెన్షన్లు 5 వేలకు దివ్యాంగులకు 6000 రూపాయలు పెంచుతున్నట్లు పెంచుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రైతు బందు సమితి కన్వీనర్ ఏడు దొడ్ల రవీందర్ రెడ్డి, పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు గుమ్మడి నరసింహారావు, ఏడు దొడ్ల ప్రభాకర్ రెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు సపావత్ సర్దార్, మాల మార్కెట్ డైరెక్టర్ కడారి శ్రీశైలం యాదవ్, విష్ణు వర్ధన్ సాగర్, బెక్కం రమేష్ నడింపల్లి యాదయ్య, గజ్జల యాదగిరి రెడ్డి, మేకల దేవేందర్, బత్తుల విజయ్, ఆయా గ్రామాల టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కమిటీ సభ్యులు నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038